

భాగవతము


విచారణ

భాగవత మహాత్మ్యము









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120012692

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

భాగవత మాహాత్మ్యము



రచయిత :

విద్వాన్ కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు

శ్రీ

భాగవత మాహాత్మ్యము

—♦ అవతారిక ♦—

రాజన్నిజ నీల నీరద తను శ్రీ పైకొనన్ శాంభవీ
సారూప్యంబు గడించి సీత దరహాసం బూనఁ, దద్ధాస వీ
చీ రోచిర్ధవలీకృతాకృతిఁ గృతాశ్లేషంబు లం దర్ధనా
రీ మాహేశ్వరుఁడైన భక్తనటునన్ శ్రీరామునింగొల్చెదన్.

—♦ మదనగోపాలస్తుతి ♦—

సీ. వ్యత్యస్తపాద విన్యస్తి నూల్కొని రత్న
కాంచీకలాప మగ్గలము మెఱయ
మధురబింబాధరసుధఁ దోఁగితోఁగి, యిం
పొలసి వేణువు దివ్యకలలు గుఱియ
కనుదామరల సొగతన మేర్పరించుచు
నిలువుకస్తురి రేక నీటు గులుక
అమృత ధారాధర మ్మాకార మని బర్హి
బర్హావతంప విభ్రమము దెలుప

తే. గీ. పద్మవనమాల కౌస్తుభపదక మఱుత
వ్రేల లక్ష్మీసనాథుఁడై వెలయు భువన
విభుని జగదేక సుందర విగ్రహంబు
భక్తి భజియింతు మదనగోపాలమూర్తి.

—♦ శబ్దబ్రహ్మస్తుతి ♦—

శా. శ్రీ వాణీయన మున్ను శ్రీ పలికి సుశ్రీఁ గూర్పఁగా, వాణి వి
ద్యావైశద్య మొసంగు శ్రీపదము శోభార్థం బటం చిట్లు వై
రావేశంబు లడంచి భక్తభరణ వ్యాసక్తి నేకాగ్ర స
ద్భావ మ్మూనుచు విశ్వతోముఖము శబ్దబ్రహ్మ మర్చించెదన్. 3

—♦ బ్రహ్మస్తుతి ♦—

ఉ. ప్రాఁతజగంబు మచ్చుగొని ప్రాఁబలు కూర్త ఘటించి, చిత్రసం
ధాతవు నీవు సృష్టికవితారథ మంచిత నూత్న కల్పనో
పేత మొనర్తు వాదికవి విశ్రుత! పద్మజ! నిన్భజింతు నా
ప్రాఁత పురాణపుం వెలుఁగుఁబల్కులఁ గ్రొత్తబెడంగు నింపుమా.

—♦ విఘ్నేశ్వరస్తుతి ♦—

క. మూషికవాహను నుడురా
డ్భూషణు గజవదను నఖిల భువనజనమన
స్తోషణు నఘసంశోషణు
భూషింతున్ భక్తి కావ్యమును భాషింతున్. 5

—♦ వాణీస్తుతి ♦—

మ. వరకాంచీగుణ కింకిణీ మణిగణ క్వాణంబు, నర్ధేందు సుం
దర సౌవర్ణ కిరీటకోటి విలసన్మాణిక్య రింఛోళియున్,
దరహాసామృత పూరితాధర నటన్నాసాగ్ర ముక్తామణి
స్ఫురణంబుం దగ మించు వాణి సొబగున్భాషింతు వాగ్భూషలన్.

సీ. వలిపంపుఁ జీరపైఁ ✽ గులుకు వెన్నెలమించు
మించి నెమ్మేను గ్రొ✽మ్మెఱుఁగు లీన
మోము క్రొందమ్మిపై ✽ మూఁగు తుమ్మెదల ది
మ్మదలించు చూపుల ✽ యుదుటు తోఁప
మోవి కెంజిగు రాను ✽ ముంగరముత్తెంబు
కళ నవ్వు నెల నవ్వు ✽ మొలకలెత్త
తెలిపైట సరుల ము✽క్తెముల నిగ్గులు దేలఁ
జెక్కుటద్దముల లేఁ✽జెమట లొలయ

తే. గీ. శ్రీ విరాజిత మంజు మం✽జీరమధుర
ఝణఝణత్కారరవము ధీ✽జడిమ మాన్పఁ
గవిమనోఽంబుజసీమఁ దాం✽డవ మొనర్చు
వాణి నజురాణిఁ బుస్తక ✽ పాణిఁ గొలుతు. 7

—♦ గురుస్తుతి ♦—

సీ. కనుదమ్ముల న్నవ్య✽కరుణా సుధాధార
వర్షించు నద్భుత ✽ వర్తనములు
నుభయభాషలఁ దేనె ✽ లొలికించు సాహితీ
రస పాకములఁ దేర్చు ✽ రంగములును
లౌకికాధ్యాత్మి కౌ✽శల్య సాక్షాత్కార
కల నించు నానంద ♦ కల్పనములు
ప్రథిత గాయత్రీ జ✽పస్ఫూర్తి సొబఁగీను
మోముఁ జూచినఁ గల్గు ✽ బోధనములఁ

తే. గీ. నా ధనము లయ్యె నే గురుƒనాథ వాక్య
సాధనమ్మున నట్టి తƒపోధనాగ్రి
గణ్యు దర్భాన్నవాయు బ్రƒహ్మణ్యుఁ బుణ్యు
యోగిజనమాన్యుఁ గొలుతు బైƒరాగి గురుని. 8

ఉ. వంద లొసంగినం గొనఁడు ƒ వాదముకై పిలువంగ రాఁడు, దా
నెందును సక్తి నిల్పఁడు, గƒణింపఁడు తుచ్ఛములైన భోగముల్;
వందలు శిష్యు లాత్మపదƒపద్మములం గొలువం గుమారు ల
ట్లిందఱఁజూచి పొంగు గురుఁ ƒ డీయనకున్ సముఁ డింకఁ గల్గునే.

తే. గీ. కపటమెఱుఁగక పతిఁగొల్చుఁ, ƒ గష్టసుఖము
లరసి పుత్రులయట్లు మƒమ్మాదరించు;
శాంతిదేవత మా గురు ƒ కాంత లోక
వినుత వెంకటరత్నమాంƒబికఁ దలంతు. 10

తే. గీ. బాల్యలీలల వాల్మీకి ƒ పలుకుఁ గళల
నేను పారాయణానంద ƒ నియతిఁ దేల;
మంత్రగురుఁ డైన శ్రీరామ ƒ మధురనామ
జపపరుం గొల్తు నప్పలాƒచార్యబుధుని. 11

తే. గీ. అల శరద్రాత్రిఁ బండువెƒన్నెలలఁ బిలిచి
చిఱుతవయసునఁ గవనంబు ƒ తెఱవు దెలిపి
గణపతిం గూర్చి కూర్పించెఁ ƒ గంద మపుడె
యెన్ను దతని సుమాణ మƒప్పన్నశాస్త్రి. 12

కం. లోకారాధ్యులు నిఖిల క
లాకలితులు భక్తిపరు ల లౌకికపుణ్యా
శ్లోకులు మాతామహులన్
శ్రీ కంభంపాటి వంశ సిద్ధులఁ గొలుతున్. 13

కం. ప్రాక్తనుల నాధునికులన్
సూక్తినిధులఁ గవులఁ గొలిచి సువిమర్శకలా
సక్తుల భక్తుల మత్కృతి
తోక్తులు వినిపింతుఁ గుకవు లొత్తిగిలంగన్. 14

ఉ. లేఁతవయస్సునన్ జనని లేపిన మానసరాజహంస మా
పోతన వాక్సుధాలహరిఁ బొల్చిన సారము లానియాని వి
ద్యోతితమై ముకుందపద తోయజపీఠిక సోలివ్రాలి యే
కూఁతలు కూయునో యిపుడు కోవిదు లోపిక నోపి కావరే. 15

వ. అని యిష్టదేవతా గురు నమస్కార పూర్వకంబుగ సుకవి విను
తియుఁ గుకవినికృతియు ననుసంధించి భక్తిభరితం బగు నొక్క
ప్రబంధంబు రచింపఁ గుతూహలాయత్త చిత్తంబున దత్తావ
సరుఁడనై యుండి. 16

తే. గీ. అమరు లర్చింప నింద్రకీలాద్రి వెలసి
విజయుని తపోవిభూతికిన్ విజయ మొసఁగి
కరుణఁగురియించు భ్రమరాంబికా మనోజ్ఞ
దినకరు స్వామి మల్లేశ్వరుని భజించి. 17

తే. గీ. త్రోలుత భృగువాసరమునఁ బ్రదోషవేళఁ
గరుణ యను తేనెఁ గన్నులఁ గడలుకొలుప
కనకదుర్గాంబ నగుమోముఁ గాంచి కాంచి
బోధనానంద రసపరిప్లుతిని దోఁగి. 18

తే. గీ. తనివి సన కాలయాంగణముననె నిలువ
మలయవాయుకిశోరంబు పొలసి పవన
తనయు సీతానగరవాసు మనసుఁ జేర్చు
మని యకారణమైత్రి బోధన మొనర్చు. 19

—♦ ఆంజనేయస్తుతి ♦—

శా. శ్రీసీతానగరీ ధరాధరదరీ రేఖాంచితోద్యాన పా
లీ సౌధాంతర నాట్యకల్పన కలాకేళీఘాంఘ్రి నధ్యాత్మదీ
క్షాసంధాయి శ్రితానుయాయి ధరణీజామాత్ర పాదార్చన
వ్యాసక్తున్ హనుమంతు సంస్మృతితమోభాస్వంతు నెంతు న్మదిన్.

వ. అని వినుతిసేసి, నతిసేసి. 21

ఉ. ఆయెడ నెమ్మదిం బాడము హర్ష మనూనము గాఁగ నింటికిం
బోయి రఘుప్రభు న్మనసు పొందికఁ జేరిచి కన్నుమూయ నా
చాయల నంత్యయామమునఁ జక్కని తేజము గ్రమ్మె నందుఁ బ
ద్మాయతనేత్రు నిందుముఖు నర్భకు మోహనరూపుఁ జూచితిన్.

సీ. ఆ లేఁతనవ్వులోఁ బ్రాలేయ రుచిర శాం
తిరసంబు పొంగి యుప్పరము దాకె
ఆ చూపుబెళుకులో నానందరస సుధా
జలధి యుప్పొంగి దిక్చక్రమలమె
ఆ ముద్దుమోములో నఖిలాబ్జజాండ లీ
లా చిత్ర చిత్రముల్ లాస్యమాడె
ఆ చేతిముద్రలో నమల విజ్ఞాన బో
ధన కల్పనాకల్ప తతి చిగిర్చె
తే. గీ. అది కిశోరాకృతిం గొన్న యాత్మవిద్య
మదన సౌందర్య విభ్రమాస్పదము పరమ
మది యఖండకలాకృతి యట్టితోఁచె
శ్రీశుకాకృతి మత్తప శ్శ్రీప్రసూతి. 25

తే. గీ. అటఁ బరీక్షిత్తు భాగవతాపణమున
యోగరత్న పరీక్ష కుద్యోగపడఁగ
నతని కలిచేత స్వర్గమ్ము నను పఱచు
ననఁగ జడధారి వింత బేహారి యయ్యె. 24

చ. కని కనులారఁ దత్తనువికాస విలాసము కన్నుమోడ్చి యే
మనుకొనినాఁడనో యెఱుఁగ నా సొబఁగా నగ వా కటాక్షపుం
గనికర మా కపోలఫలకమ్ములఁ గ్రమ్ము నురుప్రకాశ మ
య్యనితర సౌమ్యదృశ్యమెదనంటి యదృశ్యమునయ్యె నయ్యెడన్. 26

వ. వేకువయైనంత.

క. వనిత యొక ర్తుక పాద్మ
మ్మునఁగల భాగవత మహిమమును విని దానిన్
దెనిఁగించెనె పోతన యే
యనువున నది లభ్యమానో యని ప్రశ్నింపఁగా. 27

క. 'లేదమ్మ' యంటి భావము
మాదృశులకుఁ దెలియునట్లు మఱివ్రాయుఁ డటం
చాదరమున నని తరలఁగ
నాదట స్వప్నాదివృత్త మరసితి లోలోన్. 28

క. నా కలలో వార్త లహో
నా కల లోవార్త లయ్యెనా ! బళి ! తీరెన్
నాకల లోపము కృతిరచ
నాకల లోఁగొందు రార ! నా రఘురామా ! 29

వ. అని మదిష్ట దేవతామూర్తి యగు శ్రీరామమూర్తిని మత్కృతి
పతింగా ననుసంధానించుకొని, 'భాగవత మాహాత్మ్య' మను
గ్రంథమునకు మూలమగు పద్మపురాణము నెంచి. 30

— పద్మపురాణ ప్రశంస —

తే. గీ. హరికథానక దివ్యరసాయనంబు
గోలిపి భవరోగ తాపము ల్దోలఁచు నట్టి
పద్మ మది వ్యాస మానసప్రోద్భవము దాని
భక్తి నెఱుఁగుదు మన్మనఃపద్మమందు. 31

వ. అని మ్రొక్కి. 32

ఉ. పోతన దీని నా కొఱకుఁ | బూనిక నిల్పి యనుగ్రహించె న
జ్ఞాత యుగంబుల న్నిలుచు | సత్కృతినై కృతి గూర్చు రీతులన్
బూతచరిత్రుఁ డౌదు నని | పుణ్యకథానక మిద్ది సత్పురా
నీతసమస్త సత్కృతి గణించి రచించెద తల్లిబాసలో. 33

వ. అని నిశ్చయించి. 34

—♦ వ్యాసస్తుతి ♦—

సీ. వేదవేదాంత పవిత్రతీర్థముల బ్ర
హ్మానందముగఁ జల్లులాడియాడి,
భగవన్ముఖేందుబింబమున జాల్వారు గీ
తావాక్యసుధ జగత్తతికిఁ బంచి,
జ్ఞానవిజ్ఞాన వసంతగానోత్సవ
కృతిఁ బంచమశ్రుతిఁ | గీలుకొలిపి,
యధ్యాత్మసూక్తి రత్నాంకుర చ్ఛాయలన్
బ్రహ్మసూత్రపురాణ | పక్కిఁ బొదివి,
తే. గీ. సకలసార మసార సంసార భయ ని
వారకము భాగవతరూప | పారిజాత
మవతరింపఁగఁ గారణ | మయి తనర్చు
వ్యాసుని బరాశరాత్మజుం | బ్రస్తుతింతు. 35

శుకస్తుతి

తే. గీ. కర్మ మెడఁబాసి సన్న్యాస కలన నెటకొ
పోవఁ, దపియించి యెవ్వనిం బుత్త్ర! యనుచు
వ్యాసముని పిల్వఁ దరువు 'లో' యనుచుఁబలికె
నట్టి శుకుఁ గొల్తు నఖిల భూతాంతరాత్ము. 36

పోతనస్తుతి

చం. అపరశుకావతార మల యాంధ్రసరస్వతి నోముపంట, స
త్తపములరాశి భక్తికవితారసవాహిని రామకల్పపా
దపసముపాసనాత్త పరతత్త్వ ఫలంబు దరిద్రదేవతా
క్షపిత దురంత సంసృతి నఖండ కళాకృతి నెంతు పోతనన్. 37

వ. అని సకలపాప పరిహర్తలును, భాగవత కథాప్రవర్తకులు నగు
యోగిసత్తములకు జోహారు లొసఁగి. 38

ఉ. వైదిక ధర్మ నిష్ఠ గల వంశమునందుఁ గవిత్వ మాత్ర సం
పాదన మిప్పట న్మిగిలె ప్రాఁబడె నాచరణంబు, నింక నీ
మాదిరి ధర్మసారము క్రమక్రమతం గడు పల్చనై రసం
బేదెడు నేమొ తద్రుచి గ్రహించెద వృద్ధ పదాబ్జ సేవనన్. 39

వ. అని స్వాహంకార పరిహారపూర్వకంబుగ, నెంచి; యాస్తిక్యప్రరో
చనా కరంబును, దురితహరంబు నగునని యస్మద్వంశాభిజన
వృత్తవిస్తరం బెఱిఁగింపఁ బూనితి నదెట్టులనిన. 40

కవివంశావతార వర్ణనము

శా. శ్రీశైలంబు సమీప సీమ నలరున్ శ్రీమీరు కల్లూరు; స
ర్వాశావిశ్రుతిమచ్ఛ్రితిప్రితిహిత వ్యాపారు లద్వైత ని
ష్ఠాశీలు ల్హరిభక్తినిర్భరులు, శిష్యజ్ఞాన విజ్ఞానదీ
క్షా శిక్షానిపుణుల్ చరింతురట సాక్షాత్పద్మజుల్ సద్ద్విజుల్. 41

తే. గీ. వారె కౌండిన్యగోత్ర సంభవు లుదాత్త
భవ పదాంబుజ భక్తిసింధువులు బ్రహ్మ
భారవులు సాధువులు మాదు వంశ్యులగుచు
వరలినారలు కల్లూరివారనంగ. 42

మ. శివదీక్షాపరులైన రెడ్డినృపతుల్ శ్రీవీరభద్రేశ్వరో
త్సవ సన్నాహములన్ శ్రుతుల్వినుచు వాంఛం జేసి సర్వాగ్రహా
రవసుశ్రేణులఁ గాన్కలం గొలిపి కోరన్ గౌతమీ తీరసీ
మ వసింపం జని రగ్నిహోత్రములతోఁ గ్రమా పూర్వు లేనాఁటనో.

ఉ. రాజులు పిల్వఁబంచి రని రారు ధనాశకుఁజిక్కి, బ్రహ్మతే
జోజిత చండభానులని చూడ నుపాయనపాణులై మహా
రాజులు నగ్నిహోత్రగృహరాజిబడిం బడిగాపులైరి; యా
రాజులు యాజులుం గడచి రారిక నెన్నియుగాలు దొర్లినన్.

వ. అక్కత యొక్కింత వివరింతు; గౌతమీనది నట్టనడుమ పట్టిసాచ
లం బను శివక్షేత్రంబు పురాణ ప్రసిద్ధమైనది గల దందు వీర
భద్రేశ్వరుండు దక్షాధ్వరవిధ్వంసనానంతరము నసముదగ్రకోపానల

జాజ్వల్యమానాకారుండై యున్నం గని, యద్దేవు సనునయించు నదియుంబోలె. 45

చ. అలలను చేతులం బొదివి యల్లనఁ గౌఁగిలిఁ దార్చి, తెమ్మెరన్
జలువలఁ జిమ్ముతుంపురులఁ జక్కస్పృశించుచు సేదదేర్చుచున్
గలకల మంగళధ్వని నికాయము నించుచు రాజహంసముల్
జెలులుగఁ గూర్చి యాతని భజించును గౌతమి యెల్లప్రొద్దులన్.

తే. గీ. యాగవిధ్వంసనోగ్రకోపాగ్ని జగము
భస్మమొనరింతు నను వీరభద్రమూర్తి
దుడుకు శమియింప గౌతమి కడుపుఁజలువ
కారణం బయ్యెఁ గాకున్నఁ గలదె దిక్కు. 47

వ. ఏతాదృశ మహిమావిభూతిఁ బొలుచు కరుణాసముద్రు విహితాఖిలభద్రు వీరభద్రు సేవించి త్రిలిఙ్గ సామ్రాజ్య ధూర్వహు లైన రెడ్డిరాజులు స్వామికి నిత్యధూపదీప నైవేద్యాదిలలితోపచార సమర్చనమున కగ్రహారాది సమర్పణం బొనరించి యక్కందర్పదర్పదమను నమందభక్తిసుందరముగ సేవించుచుఁ దదాలయ ప్రాకార గోపుర నిర్మాణంబులు గావించి రయ్యెడ.

సీ. ఉక్కుచెక్కిన నొక్క ముక్కరాలదు పండు
టిటుక నే సాళ్లు వేయించినారొ
వజ్రంబు రాపిడి పట్టినన్ ప్రిలని
యీ సున్నమెట్లు పూయించినారొ

కనుజూపు జారు నీ నునుపుఁ బాషాణాల
నే కొండఁ ద్రివ్వి రప్పించినారో
ఉలినాటులకుఁ గాని జిలుఁగైన సగిషీల
కే శిల్పులకు నెంత యిచ్చినారో

తే. గీ. శివునిపై బత్తి శివమెత్తి చెమట లొత్తి
కత్తి పదనిడి యరిరాజ కనకసౌధ
భిత్తికల అంపపుంగోఁత లొత్తి రజను
రాల్చి కరఁగించి యతికి రీరాతి గుడులు. 49

వ. మఱియు నందు. 50

తే. గీ. వరుసఁ బ్రాగ్దక్షిణోత్తర ద్వారములను
స్వస్తి వినిపింపఁ దత్తద్దిగంతరముల
నలరు సుక్షేత్ర ఖండిక లగ్రహార
ములుగ నిచ్చిరి విప్రోత్తములకు రెడ్లు. 51

తే. గీ. అవియె కుకునూరు వీరభద్రాగ్రహార
ములుగఁ దరతరముల నూఱుపుట్లభూమి
భుక్తి మొనరించుకొందు మిప్పుడును నాఁటి
వేదపూర్ణాధికారుల పేరు సెప్పి. 52

వ. ఇట్లా రాజుల వలన యదృచ్ఛాలాభసంతుష్టిం బ్రహ్మిష్ఠులగు నా భూసురులు వాసగ్రాసవాసోదైన్యంబు లెఱుంగక, దేవ భూదేవుల హవిర్దానాన్నదానంబుల నారాధించి యానందించుచు

నయ్యాశ్వరాలయ దక్షిణద్వారము నాశ్రయించి, యటకుఁ గ్రోశ
త్రయమాత్రమున గోదావరీతీరమున నుండు తాళ్లపూడి యను
నగ్రహారమున వసియించుచుండి రట్లు. 53

సీ. అశ్వమేధాంత మహాయాగ దీక్షలు
నడిపించు విప్రులం • దడరువారు
యజ్ఞసంభారము • లందియఁ గ్రతుశాల
నృపులు సమ్మర్దంబు • నెఱపువారు
తలలోని నాల్కలై • కలిమిలేములు పంచు
కొను మైత్రి వైశ్యులు • మనెడివారు
అడుగులంటుచు నొక్కయడుగు దాటక యాన
లరసి శూద్రులు భక్తి • నెరపువారు

తే. గీ. కాకయుండిన జరిగెనే • గంజికాల్వ
గౌతమీ గర్భ పంకంబు • గాంచునంత
యన్నదానంబు వాజపేయాదియజ్ఞ
పూర్ణదీక్షల మా తాళ్ళపూడియందు. 54

మ. శ్రుతిగానంబుల సంగతిన్ వెడలి, యిటచో దక్షిణాశానిలో
ద్గత గోదావరి వీచికాంతరస ము • త్కంపి స్వరాలీనతన్
జత గూర్చున్ నిఖిలాప్సరోవర నటీసంగీతకంబున్ శుభా
యతి స్వాహేతి నిలింప నాయక సమాహ్వాన ప్రశంసార్భటుల్. 55

ఉ. గౌతమిఁ దానమాడి నదిగట్టున బిల్వము తుమ్మిపూవులున్
శ్రీతులసీదళంబు లభిషేకజలంబులఁ బూని బ్రహ్మ వి
ద్యాతరలాస్య దీధితులు నంబుజబాంధవు చెల్మి సేయ సం
ప్రీతి నుమేశు సన్నిధి జపించి భజింతురు విప్రు లప్పురిన్. 56

వ. అట నయ్యుమామహేశ్వరస్వామియు. 57

సీ. స్వర మింత పొరబాటునడకుండఁగా విప్ర
వటులతో వేదముల్ వల్లెవేసె
ప్రక్రియావిధి శంక వాయ వ్యాకరణమ్ము
తెఱచి బాలురకుఁ జింతనము సెప్పె
సిద్ధాంతముల బుద్ధి చెదరకుంటకు బ్రహ్మ
మహిమానుభూతి మీమాంస సేసె
మంత్రక్రియార్థ సంబంధమ్ములన్ శంక
లణఁగింప శ్రౌతభాష్యములు విప్పె

తే. గీ. ఆలయపురఃప్రఘాణ మం దరగిపోవు
కఠిన పాషాణ వితతి కేరకళలు రాఁగ
సందియమె యయ్యుమేశుఁ డాచార్యమూర్తి
గాఁగ విప్రార్భకులు కళాకలితు లగుట. 58

వ. అందు. 59

సీ. పట్టసాచలవీరభద్రేశ్వరాలయ
దక్షిణ ద్వారంబు తలుపుతట్టి
గోదావరీలహరీద్రుత స్వనమాధు
రీశ్రుతిన్ శ్రుతిగానరీతి వినిచి

శ్రుతిశిర శ్శుద్ధాంత సతత సంచారిణీన్
భద్రకాళీ దేవిఁ బలుకరించి
వీరేశ్వరుని జూచి బెదరు దేవకుమార
మునులకు న్మంత్రవిభూతి పెట్టి

తే. గీ. పర్వదినముల శ్రీ వీరభద్రచరణ
సరసిజము నీడ యోగ నిష్ఠలఁ జరించి
వచ్చుచుండిరి శ్రీ వీరభద్రపుర వి
ధాతలౌ మాదు తాత ముత్తాత లెల్ల. 60

వ. మఱియు నచట. 61

తే. గీ. శంభులింగోద్భవానంద సమయ మరసి
తన్మయత నొంది దక్షిణద్వారవీథి
ఘన వచింపఁగ ఘనఘనాఘననినాద
చటుల గంభీర రవము దిక్తటుల మ్రోయు. 62

సీ. రాజగృహద్వార రాజిఁ జేరరు భక్తి
గణన శంకరు గృహాంగణముఁ గాని
రాజోపచార సారముఁ గోర రింతయుఁ
రాజశేఖరు కృపారసముఁగాని
నృపుల సంస్తుతిఁ జేయ రెన్నఁడుఁ శ్రుతిగీతి
కల నీశు వినుతించు కలుకుఁ గాని
ప్రభులతో మంత్రతంత్రము లూన రేనాఁడు
వీరభద్రుని మంత్ర విధులఁగాని

తే. గీ. హరుని లోఁజూపులం జూతు రంతెకాని
చూడ రెన్నఁడు దృశ్యంబు చూపు విప్పి
త్రిపురహరపద పద్మ భక్తిప్రసిద్ధ
సిద్ధు లైనట్టి మా వంశవృద్ధు లెల్ల. 63

వ. అట్టి మహానుభావుల పరంపరయందు. 64

తే. గీ. వైదికాచార నిరతుండు బ్రహ్మపద వి
హారధీరుఁడు దుర్జయుం డాహితాగ్ని
దాత క్రతునేత సాధుసంత్రాత ధర్మ
శూరుఁడై యొప్పె శ్రీరామ సోమయాజి. 65

తే. గీ. పత్ని వెంకమ సోమిదేవమ్మ యగుచు
నధ్వరములందు నతిథిపూజాదులందు
ననవరతభక్తి హితయుక్తి నలఁపు సొలఁపు
నెఱుఁగ కాతనిఁ గొలిచి గడించెఁ గీర్తి. 66

కం. ఆఱుగురు పుత్రికలును ను
దారయశస్వినులు మఱియుఁ దనయుం డొకఁడున్
వారికిఁ గల్గిరి తత్త
త్పారంపర్యంబు వంశపావన మయ్యెన్. 67

వ. అందా కుమారుఁడు. 68

ఉ. ధీరుఁడు, నాహితాగ్ని, యతిథిద్విజపూజనతత్పరుండు, వి
స్తారయశుండు, సాధుగుణ శాలి, యుమారమణాంఘ్రిభక్తి దీ
క్షారసికుం, డమాయికుఁడు శాంతరసాకృతి, యాత్మవేత్త యన్
బేరు గడించి యింపెసఁగె వేంకటసుబ్బయదీక్షితాఖ్యుఁడై. 69

చ. పతిహితవర్తనం బతిథిబాంధవపూజన మార్యధర్మ సం
గతి యలరార నాతని నకల్మషభక్తి భజించి కీర్తి ను
ద్ధతి గొనె వెంకమాంబ మఱి తద్వ్రతనిష్ఠకు శాంతికిన్ నయా
దృతికిని ధన్యవాదము పఠించెద రిప్పటి వృద్ధ భామినుల్. 70

వ. ఇట్లలరారు నప్పుణ్యదంపతులకుఁ జిరకాలము సంతతి గలుగకున్న
నరసి శ్రీరామసోమయాజి. 71

ఉ. ఇష్టమతి న్మహాక్రతువు నిమ్ముగఁ జేయుచు నందుఁ బుత్రకా
మేష్టి నొనర్చి పాయసము నిచ్చెను, దన్మహిమానుభూతి వి
స్పష్టయశుం డుదారమతి బ్రాహ్మ్యమహఃపరిపూర్ణమూర్తియున్
శిష్టజనానుయాయి ఋజుశీలి కుమారుఁడు గల్గె వారికిన్. 72

తే. గీ. దేవకీనందన యతీంద్ర దివ్యచరణ
సరసిజామోద భక్తి విస్తరుఁ డతండు,
కార్యశూరుఁడు ధీరుఁ డకల్మషుండు
యజ్ఞఫలమూర్తి, భోగేశ్వరాఖ్యుఁ డనరె. 73

మ. హరిభక్తిన్ సతి రామలక్ష్మి తనతోడై హర్షముం బెంప నీ
శ్వర గాథామృత లీనుఁడై సొగసి యీ భాగ్యంబు నా బిడ్డ లె
ల్లరకుం గల్గెడునంచు శుద్ధమతిఁ గోర్ల్వార్ నేర్చెఁ, గాకున్న శ్రీ
వరలీలాదృతి వారిసంతతికి లభ్యంబౌనె యీ పాటిగన్. 74

ఉ. పుట్టినదాది భాగవతపుణ్య కథా శ్రుతి శౌరి నెమ్మదిన్
గట్టిన భక్తురాలు హరికల్పసమాశ్రియ మంగమాంబచేఁ
దట్టిన చిత్కళాసరసితత్త్వసుధాంబుధి రామలక్ష్మి యి
ట్టటనరాని భాగ్య మది యా సతికిన్ సుతులై జనించుటల్. 75

తే. గీ. వారికి న్నల్వు రాత్మజుల్ వరలినార
మరయ నేనును, వీరభద్రాహ్వయుండు,
సూర్యనారాయణాఖ్యుఁడు సుజనవర కృ
పాభిలాషుల; మిందు నే నగ్రజుండ. 76

కం. వెంకట సుబ్రహ్మణ్య ప
దాంకుఁడ మతి దీక్షితాఖ్య యది పెట్టిన పే
రింకఁ బయి మా పితామహు
నంకము వలె నదియు సార్థ మా హరికరుణన్. 77

మ. తలిదండ్రుల్ హరిభక్తి సప్తదినగాథా యజ్ఞ దీక్షాప్తిఁ బు
ల్యాల నారాయణ శాస్త్రివర్యుల కథాలాపామృతం బాని, రా
ఫలమే నావలనన్ శుకోక్తిమహిమన్ బాడించు, మాతమ్ముఁడున్
నలుపున్ భాగవతంబు సప్తదిన దీక్షల్ వీరభద్రాఖ్యుఁడై. 78

వ. ఇది మదీయ వంశ విస్తరం బిఁక. 79

—♦ కోదండరామస్తుతి ♦—

శ్లో. అంసాలంకృతహేమచాపలలితం తూణీద్వయాలంకృతమ్
కోటీరాంగద తారహార రుచిరం స్మేరాననాంభోరుహమ్
రక్షశ్శిక్షణ దక్ష మాశ్రితజన క్షేమంకరపక్రియమ్
సీతాలక్ష్మణ వాయుసూనుసహితం కోదండరామంభజే. 80

వ. అని వినుతించి. 81

—♦ షష్ఠ్యంతములు ♦—

క. మోదమున నొంటిమిట్టం
బ్రాదుర్భావమ్ము నొంది ♦ భాగవతకృతి
శ్రద్దయితుం డగుచుం బోతన
పై దయ వర్షించినట్టి ♦ భద్రాకృతికిన్. 82

క. కోదండరామునకు హర
కోదండ విఖండనునకు ♦ గుణసదనునకుం
వేదండ గమనునకు స్వభు
జాదండ హాత ద్విష త్ప్రచండబలునకున్. 83

క. రామునకు రూపనిర్జిత
కామున కభిరామ సకల ♦ కల్యాణగుణ
స్తోమునకు రవికులాంబుధి
సోమునకున్ విశ్వవినుత ♦ శుభనామునకున్. 84

క. ధీరునకు జానకీ హృ
చ్చోరునకున్ ద్విజగదేక శూరున కతిగం
భీరునకు భీరుజనతా
ధారునకున్ శాంతిరస సుధాసారునకున్. 85

క. దాశరథికి నిరవధిక కృ
పాశరధికి భ్రుకుటిమాత్ర భగ్నీకృతలం
కేశరథికి భుజకలిత మ
హాశరథికి శరధిబంధనాద్భుత విధికిన్. 86

క. విధికలిత ధర్మ నిరతికి
విధిరుద్రాద్యమర వినుతి విదితోన్నతికిన్
మథితాఖిల దుష్కృతికిన్
మధురాకృతి కార్యలోక మంగళగతికిఁ. 87

వ. శ్రీరామమూర్తికి సమర్పితంబుగా నా యొనర్పం బూనిన 'భాగవత మాహాత్మ్య' మను ప్రబంధమునకుఁ గథావిధానం బెట్టిదనిన. 88

— కథా ప్రారంభము —

చ. నిరుపమ శేముషీకలితు నిర్మలినాంతరు సూతు నైమిశాం
తరరుచిరాశ్రమాస్థితుని దార్కొని, భక్తి వినమ్రభావ వి
స్ఫురణమునన్ నతుల్ సలిపి పుణ్యకథామృతపాన చాతురీ
నిరతుఁడు శౌనకుండనె మునిప్రవరుల్ ముదమంది మేలనన్. 89

కం. సూతా! అజ్ఞానతమో
వ్రాతనిరాకరణ కోటిభానుద్యుతి వి
ఖ్యాతా! నిఖిల పురాణ క
థాతత్త్వాఖ్యాన నిపుణ! ధర్మధురీణా! 90

శా. భక్తి జ్ఞాన విరాగముల్ గదియఁ బ్రోత్తంబా వివేకంబ దే
యుక్తిన్ బెంపుగడించు? వైష్ణవులు మాయోదేశిక నిర్బంధ మే
శక్తిన్ ద్రెంచుకొనంగ నేర్తురో కదే! సందేహ మేదన్ శుభా
సక్తిన్ వీనుల విందుసేయుము సుధాసారానుకారోక్తులన్. 91

చం. కలి యరుదేర జీవులకుఁ గల్గును రాక్షసవృత్తి, యార్తి సం
కలనమునన్ గ్రసింపఁబడుఁ గాదె జగద్వలయమ్ము, తద్వ్యథా
జ్వలనము నార్పు జీవ పర వస్తువివేక రసప్రవర్ష మె
వ్వలన లభించునో తెలియఁ బల్కు మనూనదయారసోదయా!

తే. గీ. శ్రేయములకెల్ల నెయ్యది శ్రేయ, మఖిల
పావనంబుల కెయ్యది పావనంబు
శౌరిసంప్రాప్తి కెయ్యది సాధనంబు
నట్టి గతిఁ జెప్పు నీవ కా కన్యులెవరు? 93

తే. గీ. సురల యేలిక స్వర్గంబు సిరులఁ గురియు
వేల్పుమణి గూర్చు లౌకిక విషయ సుఖము
గురువొసఁగ నేర్చుఁ బ్రేమసంభరితుఁడగుచు
యోగి కందని వైకుంఠ భోగపదము. 94

వ. అనిన సూతుఁడిట్లనియె. 95

ఉ. ఇంతటిప్రీతి నీకుఁగల దేని యిదే వివరింతు సర్వసి
ద్ధాంతపయోధులం దఱువ దక్కిన నవ్యసుధారసంబు శ్రీ
కాంతకథాకలాపమది గాకిఁక సాధన మన్యమున్న దే
స్వాంతము శుద్ధిసేయ మఱి సంసృతితాపభరంబు వాపఁగన్. 96

శా. కాలవ్యాళముఖాగ్రనిర్గత విషోగ్రజ్వాల లాభీలతన్
గ్రాలం గ్రాగి జనమ్ము లవ్వి గడువంగా లేక యల్లాడినన్
జాలిం జూచి శుకుండు భాగవతదీక్షన్ శాంతి వర్షించె; వి
శ్వాలంకారము తత్కథామహిమ మిఁక వాలించితే శౌనకా! 97

వ. మున్నొకమాఱు. 98

చ. తమ పనిఁ జక్కఁబెట్టుకొను దారుల నేఱుపుగొన్న వేల్పు ల
య్యమృతముఁ బూనివచ్చి, వసుధాధిపు కొల్వున విష్ణుగాథ లిం
పమర వచించు శ్రీశుకమహామునిసన్నిధిఁజేరి, తత్పదా
బ్జములకు మ్రొక్కి, యిట్లని రపారభయాభినయ ప్రపత్తులన్. 99

ఉ. ఈ సుధ నిత్తు మివ్వసుమతీశ్వరుఁ డియ్యదిగోరి ప్రాజ్యరా
జ్యసమభోగ భాగ్యరుచి యానుచు మృత్యువుఁ దప్పు, శాపసం
త్రాసము వీడు, నీహరికథామధురామృత మద్ది మాకు ని
మ్మా! సముదాత్త సత్కృపఁ గృతార్థులమై చనువార మేమునున్.

చ. అన విని, మోముఁ దమ్మిపయి హాస్యరసాంకురదోహదంబుగా
ముని దరహాసముల్ చిలికి, పొల్చి నిలింపుల భక్తిలోప, మి
ట్లనె నమృతం బదేడ సరసార్థ గభీరములైన నందనం
దన చరితంబు లేడ రత్నంబుఁ దలంతురె గాజుముక్కఁగన్. 101

సీ. రంభాది నిఖిలాప్సరః పరీరంభ స
మారంభములఁ గోర్కె లణఁగలేదు
స్వర్లోకపరిపంథి పాటవోత్పాట నో
ద్ధతి రేఁగు క్రోధంబు తగ్గలేదు
నిర్భరానంద సందర్భ గర్భితములౌ
స్వర్భోగములఁ దమి సడలలేదు
అమరాధికార దుర్మద మహాహంకార
పదవిపై మోహంబు వదలలేదు
తే. గీ. పుణ్యలోక సుఖాభోగ భుక్తిఁ గదియు
మదము మాత్సర్య మింతయున్ మాయలేదు
అమృతమది త్రావిత్రావి మీ రందుకొన్న
యద్వయానంద పద మేమి యమరులార! 102

తే. గీ. నిర్భయానందకరమును నిఖిలకలుష
హారము భాగవతాఖ్య మహాప్రసాద
మమృత వినిమయమాత్రలభ్యం బటంచు
నడుగవత్తురె యన సురల్ బిడియపడిరి. 103

చ. ఇది వినుటం బరీక్షి దవనీశుఁడు మోక్షము చూరలాడె స
ప్తదినములన్ విచిత్రమని బ్రహ్మ తులన్ ఘటియించిదీని, ము
న్నొదవినముక్తిసాధనము లొక్కెడనుంచియుఁ, దూచెగౌరవా
స్పదమయి యందుమొగ్గెసట భాగవతంబు ప్రభావసంపదన్.

తే. గీ. భగవదాకారమే భువి భాగవతము
చదువ వినినను వైకుంఠ పదము దొరకు
ననుచు మునిముఖ్యులందఱు హర్షవిస్మ
యాత్ములై రంత సత్యలోకాంతరమున. 105

క. మును ధాతవలనఁ దా విని
యును సూక్ష్మమ్మనను మోక్షమొసఁగెడు నని దీ
నిని నారదముని వినియెన్
సనకాదులవలన విష్ణు సప్తాహవిధిన్. 106

వ. అనిన సూతునకు శౌనకుం డిట్లనియె. 107

ఉ. ఎత్తిన పాద మెత్తినటులే తిరుగాడెడు లోకవిగ్రహా
యత్తుఁడు నారదుండు సనకాదులు నాతఁడు నెందుఁ గూడి రా
తత్తరగాని కెక్కథ యథావిధి నెయ్యెడ వించినార ల
య్యుత్తము లక్కథావిభవమూది వచింపుము రోమహర్షణీ !

వ. అన సూతుఁ డిట్లని చెప్పందొడంగె. 109

ఆ. వె. శుకుఁడు శిష్యుఁడ సని ॥ శోధించి శోధించి
భక్తిపోషకంబు ॥ పావనంబు
నా కథానకంబు ॥ నేకాంతమునఁ దెల్పె
వినఁ గదయ్య దాని ॥ విస్తరింతు. 110

చ. అలరు విశాల యన్నగర॥మయ్యెడకన్ సనకాదియోగి చం
ద్రులు మును సాధుసంగమకు॥తూహలురై చని యందుఁ జూచి య
న్నలువకుమారు నారదు ధ॥నంబుడివోయిన వేదవోలె వి
హ్వలుఁడయి శూన్యచిత్తుఁడయి॥ వందురుచుండఁగఁ బల్కిరివ్విధిన్.

చ. కలుగదు సక్తి యెందును, వి॥కారము లంటవు నిన్ను, బ్రహ్మవే
త్తల తలమానికంబవుగ॥దా! వలదా మది శాంతి? యేలొకో
కలకయొసంగఁ దోఁచెదు, ముఖ॥ంబున దైన్యము తాండవించెడిన్
గలతెఱఁ గేమెఱుంగఁదగు॥నా? పలుకన్ మఱి నీకుఁ జెల్లునా! 112

వ. అనిన విని యా దేవముని వారల కిట్లనియె. 113

కం. ధరణి సర్వోత్తమం బని
యరసి యరసి దరిసి దరిసి ॥ యయ్యె యెడలన్
గిరిదరి సరిత్సరః పరి
సరపుణ్యాశ్రమ విహార ॥ సంరంభుఁడనై. 114

మ. తనివారన్ గురుకాశి పుష్కర హరిద్వార ప్రయాగంబులన్
గని, గంగాది తరంగిణీ సలిల సంగం బంది, శ్రీరంగ ధా
ముని సేవించి, యమందభక్తి భరితంబుల్ వింటి నాసేతు శీ
తనగాంత స్సరసీసరిత్తట పవిత్రక్షేత్ర మాహాత్మ్యముల్. 115

కం. నదులన్ నదముల బహుజన
పదములఁ బొదలినను హృదయ పదమున నొకయిం
పొదవదు సుఖలేశ మ్మె
యదనునఁ గుదురదు గదా! మహామునులారా! 116

నారదుఁడు కలిచర్యలను దెలుపుట

చ. కలికృత దోషసంకలనఁ గ్రాలు నిలావలయంబునందు నె
వ్వలనున సత్యమున్ దయ తపంబును శౌచము దానధర్మముల్
గలుగవు, గ్రుడ్డిగవ్వ కొఱగా రుదరంభరు లౌచు నీచులన్
గొలుతురు కూటసాక్ష్యములకు న్వెనుదీయరు మానవాధముల్.

కం. సోమరిపోతులు, నిష్ఠయు
నీమము గలవారుగారు నిర్భాగ్యులు దు
ష్కామాది శత్రుపీడితు
లే మూల నుపద్రవమ్ములే చెఱలాడున్. 118

సీ. మంచివాఁడని పల్కరించుచో నాస్తిక
వాదానల జ్వాల ప్రజ్వలించు,
ఇతఁడు విరాగియౌ లేయన్న వాకట్టి
కూర్చుకొన్న ధనంబు గొల్లగొట్టు,

పడతి ప్రాణేశ్వరుం ఽ బడుగుగాఁ గని తానె
యింట రాజ్యము చెలాయించుచుండు
భార్యతమ్ముఁడు గృహపతికి బుద్ధులు సెప్పి
నడపి యాడించు నాగడపు బడుల

తే. గీ. కామపరతనో, దంపతుల్ ఽ కలహమాత్ర
జీవనముననో ప్రొద్దులు ఽ చింపుకొందు
రైహికాముష్మికాలక్ష్య ఽ మడఁగి పెండ్లి
యాటలన్నియు వట్టి సయ్యాటలౌను. 119

మ. కడుపారంగని ముద్దుకూతురుల రాగంబేది యెయ్యేటనో
విడువం జంకక, యేఁటి కొక్కఁడరగా ఽ బేరాలుసాగించి యం
గడి మూఁకన్ మఱికుంటి గుడ్డియను శంకన్ వీడి యమ్మంగఁ బా
ల్పడి రాపొట్టను జేతఁబట్టుకొను దౌర్భాగ్యంపుఁ గన్యాపితల్.120

మ. కలుగం డెందును యోగి, సిద్ధుఁడనఁగాఁ గన్పట్టఁ డెవ్వాఁడు, ని
స్తుల విజ్ఞాన కథావినోదములు నెందున్ లేవు, మోక్షేచ్ఛకున్
వలనౌ మానవుఁడే కనంబడఁడు, కైవల్యాప్తికిన్ సాధనల్
కలిదావానల దహ్యమానములు కాఁగాఁ దోఁప వా వాసనల్.

తే. గీ. ఆశ్రమమ్ముల నదులఁ దీర్థావళులను
యవన వైరానల జ్వాల ఽ లావరించెఁ
జెడెను దేవాలయములు ముష్కరుల కతనఁ
గలికృతానల్పదోషసంకల్పమే మొ. 122

ఉ. అన్నపుటంగడుల్ విరిసె నక్కట! పల్లెలఁగూడ, మూర్ఖుల
న్నన్న! ద్విజాధముల్ శ్రుతులనమ్మి గడింతురు కానికాని గా,
నన్నువ లాత్మమానముల నక్కట కారడిమూఁక కమ్మగా
నెన్నదు; రింతకంటె కలవే కలికాల దురంతవైఖరుల్. 123

—♦ నారదుఁడు బృందావనమున కేగుట ♦—

చ. ఇటు కలిదోషముల్ గనుచు నిట్టటు నేఁ దిరుగాడి, యంతనం
తటఁ జని, గోపికాప్రణయ నాయక వేణునినాద మేదుర
స్ఫుట నటనాకలాప పరిశోభిత దిక్తల మా కళిందజా
తటమును జేరుకొంటిని గతవ్యథుఁడయ్యెదనంచుఁ బొంగితిన్. 124

వ. ఇట్లేగి. 125

సీ. ఇందెకాఁబోలు మా యిందీవర శ్యాముఁ
డాల మేపుచు నాట్యలాడమరగె
నిందెకాఁబోలు మా నందనందనుఁడు దా
విశ్వమోహనగాన వితతి నినిచె
నిందెకాఁబోలు మా యిందిరారమణుండు
రాసలీలావిహారములు సలిపె
నిందె కాఁబోలు బ్రహ్మానందరసమూర్తి
వ్రజవధూ శృంగార వార్ధిఁ దేలె
తే. గీ. నిందుఁ దాఁ జల్దిగుడిచె, ముకున్నిందునిలిచె,
నిందు శయనించె, సరసమ్ము లిందుజరిపె,
ననుచు స్వానుభవైక గమ్యంబులైన
తావు లవి చూచి తన్మయత్వంబు నొంది. 126

తే. గీ. పారిజాతంబుగొడవ మున్ ƒ భామకోప
మపనయింపఁగ నొక మార్గ ƒ మరయఁగోరి
మాధవుఁడు నేను డాఁగిన ƒ మాధవీ ని
కుంజ మది చూచి కన్నీరు ƒ గ్రుమ్మరించి. 127

సీ. హరిపాదములజాడ ƒ లరయు వేడుక గూరి
యమునానదీ పులిƒనములఁ జేరి
శౌరిశృంగారలీƒలారంగము లటంచు
సుమనోలతా నికుంƒజములఁ దూరి
వ్రజవధూహృదయ చోƒరగ్రామణిం బట్టఁ
దరులతాగహన సంƒతతులఁదారి
సామగానవినోదు ƒ సరసవేణునినాద
మాకళింపఁగ బయ ƒ లాలకించి
తే. గీ. అచ్యుతానంత ! గోవింద ! ƒ హరి ! ముకుంద !
జలజలోచన ! రమ్మని ƒ పిలిచి పిలిచి,
యేను దా నొక్కతై చƒరియించినట్టి
జాడలనుజూచి హరి నెందుఁ ƒ జూడనైతి. 128

వ. ఇ ట్లొగియేగి ముందట. 129

—♦ నారదుఁడు భక్తికాంతనుగని సంభాషించుట ♦—

తే. గీ. బడుగు లిర్వురు తనపజ్జఁ ƒ బడి కృశింపఁ
బడఁతు లెవ్వరో యుపచార ƒ పరతఁ గొంత
శాంతివచనంబు లాడుచుఁ ƒ జెంతనిలువఁ
గడు తపించెడు నొక కాంతఁ ƒ గంటి నంత. 130

ఉ. చందురుఁబోలు మోముపయిఁ జాల్కొనె నయ్యలకల్ కళంక రే
ఖం; దొరఁగెన్ గరంగి తిలకంబు, కనుంగవ నశ్రుపూరముల్
చిందెను, వేణి కీల్విరిసి చిమ్ముకొనె న్గటిఁజిమ్మచీఁకటుల్,
డించెఁ దనుప్రభల్, సతి కడింది విచారముచెంద నత్తఱిన్. 131

మ. కని, యయ్యింతివిచార హేతు వెఱుఁగం గాంక్షించి నేఁజేరఁగా
జన, సక్కన్య దురంతదుఃఖభర సంజాతాశ్రు పూరంబు ల
ల్లనఁబైకొంగున నద్దికొంచు నను సంలక్షించి కాఁబోలు ని
ట్లనె వాత్సల్య రసాతిరేక వచన వ్యాసక్తి పెంపారఁగన్. 132

కం. కనులార నిన్ను గాంచిన
మనమునఁ బెనగొనిన దుఃఖ మాలిన్యమ్మె
ల్లను దొలఁగె; నీకటాక్షం
బునఁ దాపసవంద్య ! యొక యపూర్వత దోఁచెన్. 133

ఉ. సాధుజనావతంస ! నిముసంబిట నిల్చి, భవద్వచస్సుధా
మాధురి నాపయిం జిలికి మామక జన్మ సమార్జిత వ్యథా
వ్యాధి చికిత్సచేసి చనుమా ! విను మావెత మాన్ప నిన్నుమా
మాధవుఁ డంపెనా? తెలుపుమా! యనుమానముమాని యోమునీ!

వ. అని విన్నవింప నేనును. 135

ఉ. ఎవ్వరిదానవమ్మ సతి ! యెయ్యది నీ శుభనామమంబ! వీ
రెవ్వరు వృద్ధు లిర్వురు చరింతురు నీదగు సన్నిధానమం ?
దెవ్వరు నీకు సేవలొనరించెడి యీతరుణీలలామ లీ
వివ్విధి బాష్పము లొఱఁగ నేడ్చెద వేమి! వచింపు మేలగున్.

వ. అనిన భక్తికాంత యిట్లనియె. 137

క. ఈ నిర్భాగ్యవధూ కథ
పూని విన ననుగ్రహమ్ము పొడమిన యేనిన్
మానీ! వినిపింతును, దెం
దానన్ మఱి శాంతి నూనుదానన్ దానన్. 138

—♦ భక్తికాంత తన వృత్తాంతముఁ దెల్పుట ♦—

తే. గీ. భక్తియన నేఁబ్రసిద్ధ నై వరలుచుందు
జ్ఞాన వైరాగ్య నామకుల్ సూను లరయ,
కాల యోగంబునన్ వీ రకాలవృద్ధ
భావ మొందిరి నే నడివయసుదాన. 139

మ. అదెగంగానది, యామె యేయమున, యార్యా! సింధు వాయమ్మ, యా
య్యది గోదావరి, కృష్ణవేణి యదిగో, యావంక కావేరి య
న్నది, యింకెందఱొ దేవతాంగనలు చెంతన్ నిల్చి సేవింతు రి
ట్లుదితప్రేమరసప్రకర్షమున నాకుత్సాహమున్ గూర్పఁగన్. 140

చ. యతివర! మున్ననన్యవిభవాంచితనై యమల ప్రమోద సం
గతనయి వేల్పుఁబెద్దల నకల్మష గౌరవమొంది, నేఁటికి
ట్లతులిత దుఃఖభాజనమనై తిని నన్గనినంత సాధు స
న్నుత మతివౌట నీమది కనూన విచారము దోఁచె నేమొకా. 141

మ. జననంబందితి ద్రావిడమ్మున మునీశా! మున్ను గర్ణాటకం
బున కే నేగితి సొంపుపెంపొదవె నాభూమిన్, మహారాష్ట్రమం
దున నెట్లో యుసురుల్ భరించితిఁగటా! తో తెంచి యీఘూర్జర
మ్మున జీర్ణాకృతిఁగంటి, నికఁ గలియుగంబున్ డాసె నీనాఁటికిన్. 142

క. ఘోరకలిం బాషండులు
సేరి మదీయాంగకములఁ జెండాడఁ దను
శ్రీ రసహీనం బయ్యెఁ, గు
మారులతోఁ సొంపుఁ బెంపు మాఱ్పడియుంటిన్. 143

ఉ. బృందకు నేగ నందుఁ గను విందగు చందము యౌవనంబు చెం
దం, దనువున్ శిరీషసుమనస్సమమున్ సుమనోమనోజ్ఞమా
నందమునొందెఁ,గాని మునినాయక ! నందను లొక్కరీతి నా
క్రందనముం బొనర్తురు జరావశులై కృశులై హతాశులై 144

ఉ మువ్వుర మొక్కలై యడుగు మోపితి మెచ్చటనైన, నిందు నే
జవ్వనినైతి, వార్ధక పిశాచము వీడదు ముద్దుకూనలన్,
నవ్వది వైపరీత్యముఁ గనన్ విన లోక, మిదెట్టు లోర్తు నే
నివ్విధి నెవ్విధిం గడతు, నెవ్వరితో వగత్రోవ తెల్పుదుఱ్. 145

సీ. ముదురు వెన్నెల చిన్నె లదరు గడ్డముల చా
యల నక్కి దోఁబూచులాడియాడి
తూలి చెంపల మూఁగి వ్రాలు కెంజడలూని
తూఁగుటుయ్యెలలుగా నూఁగి యూఁగి
వెనుదాసి కనుమూసి వెఱవాసి చని యోగ
విదుల గిల్గింతలు వెట్టి పెట్టి
కలకలమని బ్రహ్మ కళలొల్కు తపసి మి
న్నంటఁగని కిలకిల నవ్వి నవ్వి

ఆ. వె. సాంఖ్య విదులతోడ ƒ సంగాతములఁగూడి
బ్రహ్మవిదులతోడ ƒ బంతిగుడిచి
ముక్తికాంతతోడ ƒ మురిపెంబుగా మాట
లాడుకొనిరి యాట ƒ లాడుకొనిరి. 146

వ. ఇట్లు. 147

ఉ. నెట్టన నొక్కటై శ్రుతుల ƒ నెక్కొన నయ్యెడు మూలమూలలం
దట్టి పదంబులన్ నిలిపి, ƒ హాయిగ బ్రహ్మరసానుభూతులం
గుట్టు నెఱింగి, సాధుజనƒకోటుల మానసమానసంబు పె
న్ఘట్టములన్ విహారరచƒనా ఘటనాపరిణద్ధమూర్తులై. 148

క. చన, మును జూచిన యాలో
చనమున నీ గతిని జూచి ƒ సడినడు చాలో
చనమున మునిఁగితిని వివే
చనము నయ మ్మొలుఁగఁ దెల్పు ƒ సన్మునివంద్యా! 149

వ. అని ప్రార్థించిన. 150

ఉ. జ్ఞానసమాధినిష్ఠగొని ƒ సర్వమెఱింగి వచింతు, దుఃఖముః
మానుము, మానుమమ్మ యనుƒమానమటంచునుమాధవాంఘ్రిసే
వానియతిం గడించిన ప్రƒభావము భావము పారమంటి య
మ్మానిని కిట్టు లంటిని గ్రƒమస్ఫురితంబగు యోగసంపదన్. 151

ఉ. ఘోరం బిక్కలికాల మిందలి జనుల్ ఽ క్రూరుల్, దురాచార వి
స్ఫారుల్, మూర్ఖు లఘాసురప్రతినిధుల్ ఽ బాలా! తపోయోగని
ష్ఠారాహిత్యమె తోఁచు నెయ్యెడ, సదాఽచారంబు దూరంబునై
తోరం బౌ వెత సాధులందును నసాఽధువ్రాత ముప్పొంగఁగన్. 152

తే. గీ. చెడుఁగు లోనరించి, లోకము ఽ గడబిడలకు
నడుగు దడఁబడకింత యోఽగడము విడక
గడనమెయి నిల్వఁబడువాఁడు ఽ గట్టివాఁడు
పండితుఁడు వాఁడు బుద్ధిమంఽతుండు వాఁడు. 153

క. పుడమి గనఁ దాఁక నన్వై
యడరదు; బరువునను బడగఽలదవదలై వీ
డ్వడఁ బన్నగనాథుఁడు గడు
వడి నేటేటం జలించు ఽ వరలవు శుభముల్. 154

క. బృందావనమిది ధన్యము
సుందరి! నీనటన; నిందు ఽ సొంపెనయంగన్
బొందితివి యౌవనం బా
నందమునన్ నందనందఽన కృపామహిమన్. 155

ఉ. నీదుకుమారులన్ మఱియు ఽ నిన్నును లాలనసేయు పుణ్యులిం
దేదరిఁ దోఁపకుండుట సుఽమీ! జర వీరిని వీడదయ్యె, నా
త్మోదిత సౌఖ్యలేశమున ఽ నూనిన నిద్రఁజరింతు, రంతియే
కాదె విచార మేల మఱి ఽ గల్గదు ప్రాణభయంబు వీరికిన్. 156

వ. అనిన భక్తికాంత యిట్లనియె, మున్ను కలివచ్చు సమయమునఁ
బరీక్షితుండుగదా ధరిత్రీ రక్షణము సేయుచుండె నాఁడు; 157

మ. కలిదోషంబు లెఱుంగఁడో, యెఱిఁగినం గానిమ్ము మీఁ దేమి పో
కల వర్తించునొ చూతుఁగాక యనెనో, యాఁ గాముల్ విచారింప కి
క్కాలనన్ నీడయొసంగెనే కలి; కొసంగంబో ధరాసీమరం
జిలు సారమ్ము హరించెనే! కలి, హరింపం జేసె శౌరి సైరించెనే! 158

ఉ. ఇంచుక నిల్చిపల్కుము మునీ! మనమందలి సందియంబుఁ దూ
లించుచుఁ ద్వద్వచోఽమృత విశీలనత న్నాత్మ సుఖించునన్ను, వి
న్పించెదనమ్మ! పేర్మిమెయి నెంచుము వీనులఁ, గశ్మలంబు వా
రించు సుదుక్తి వార మురవైరికృత సత్యపథం బదెట్లనన్. 159

క. ధర విడిచి స్వర్గమున కా
హరి వేంచేసిన దినంబునందే కలియు
ద్ధరఁ గల్గు సర్వముత్క్రియాప
కరణావళి రూపుమాపఁగా పాదమిడెన్. 160

వ. ఆ సమయమున, 161

మ. ఇలపై ధర్మము నాల్గుపాదములతో నింపార, నాచార ని
ష్ఠలఁ దప్పింపక సాధ్వసాధుజన రక్షాశిక్షణోద్యోగ ని
శ్చలతం బాండవ పౌత్రుఁడేలు నఖిలాశావాసితామోద ని
స్తుల ధర్మప్రథమాన సద్గుణసమస్తోమామరక్ష్మాజమై. 162

చ. కలి చొఱఁబాఱు వేళను, జగజ్జనమాన్య నయప్రభావ సం
కలితుఁ డతండు దిగ్విజయ కౌతుక యాత్రల నున్నవాఁడు; అ
వ్వలనఁ గలిన్ దురాత్ము కనివారిత కోపదవాగ్ని రేగి క
న్నులబడి నిప్పుకల్ గురియగా నో యనఁ జూచి యుదగ్రమూర్తియై.

ఆ. వె. వింట బాణ మెత్తె విహ్వలుండయి, కలి
ఘర్మజలము గ్రమ్మ కంపమొంది,
దాసుఁడనని మ్రొక్కె; ధర్మవర్తనులకు
లోకువగును గాదె లోక మెందు. 164

వ. అట్లు మ్రొక్కిన; 165

ఉ. ఎక్కడ సార మింత లభియించిన నొచ్చియు నొచ్చకుండ వీఁ
డక్కట! తేనెటీఁగ సుమమందలి తేనియఁ ద్రావునట్లు దా
నుక్కునఁ ద్రావు, నైననది యొక్కపరితాపమె, వీని నేల నే
నుక్కడగింతునంచు దయనూని ప్రభుండు మఱల్చె బాణమున్.

ఆ. వె. సారవత్పదార్థ సారంబు దొంగిలు
దుస్స్వభావ మెంత దొడ్డదైన
శౌరిగాథవిన్నఁ జదివినంత నసంత
ఫలమునిమ్ము దాన బ్రతికిపొమ్ము. 167

వ. అని కలిని శాసించి విడిచిపుచ్చె. 168

మ. కలిలోనన్ దపముల్ సమాధులును యోగంబుల్ ఫలావాప్తికై
నిలువంజాలవు, తత్ఫలం బఖిలమున్ శ్రీనాథ గాథాసుధా
కలనన్ గూర్పఁగలాఁడు వీఁడనుచు లోకంబెల్లఁ జాటించి, య
క్కలికిన్ మేదిని నిల్వనీడ నొసఁగెన్ గాంభీర్య సంయుక్తుఁడై.

తే. గీ. అదిమొదలు ధర్మసూత్రముల్ వదలి జనులు
కాని కర్మంబులం జొరఁగాఁ బదార్థ
మెంత గాలింప నేమి యదేమొ వట్టి
యూఁక దంపయ్యె సారమింతో దవదయ్యె. 170

తే. గీ. తృణమొ కణమొ గడింపఁ బ్రాంగణములందు
నింట నింటను మూర్ఖుల వెంట వెంట
నీశ్వర చరిత్రముల వచియింతు ద్విజులు
దాన సత్కథ సార మస్తంగతంబు 171

శా. కామక్రోధ మదాది ఘోర రిపుషట్క వ్యాకులీభూత చే
తోమాలిన్యము వాయకుండనె దురాత్ముల్ యోగసిద్ధాంత ని
ష్ఠామార్గంబుల దుమ్ము గొట్టెదరు; ఆచాయ్యం దప స్సారమే
లా! మేలౌరుచి గూర్చుఁదెల్పఁగద వమ్మా! భక్తికాంతామణీ!

మ. మనముల్ నిల్వక మోహాలోభ మదదంభ వ్యాప్తిఁ బాషండ ధ
ర్మనిదాఘంబుల నింకిపోయి రుచి, శాస్త్రజ్ఞానవైముఖ్య మొం
దెనుబో మానవసంఘ మవ్వలన డిందెన్ ధ్యానయోగాది సా
ధన సంపత్తి, ఫలానుభూతిగల యాత్మజ్ఞానియే లేఁడుగా. 173

ఉ. పండితులన్న పేరున సపాత్రులుకొందరు కాలభీతి లే
కుండగ దున్నపోతు లటు లూరక క్షేత్రము లందు సంతతిన్
దండిగఁ గాంచ దక్షులు సదక్షులు మోక్షకథన్, మఱెందునే
నుండవు సంప్రదాయ సమయోచిత వైష్ణవ ధర్మవాసనల్. 174

చ. ఇది యుగధర్మమింతియ; మఱెవ్వరి నేమనఁజెల్లు? నా రమా
వదన సరోజభృంగ మిటు వ్రాలదు, వ్రాల్చదు వాలుఁజూపు; లం
టది సరిపోల ద్రాక్ష యన నంచితయుక్తి వచించె భక్తి, మ
న్మృదు వచనంబులన్ శుభమనీష వహించి రసాంచితంబుగన్.

చ. సురముని! నీవు ధన్యుఁడవు సొంపుగ నాకథ నీకుఁగాక యిం
కొరుల కెఱుంగవచ్చునె; మదూర్జిత పుణ్యవిశేష సంగతిన్
దొరకెను నీదు దర్శనము, దొడ్డలు వింటిని సర్వ సిద్ధులం
దిరపడఁజేయు సాధుజనతీర్థ సమాగమ మింత యొప్పునే. 176

మాలిని. సులభగతిని నీవో సూ కులాలించు మాత్రన్
దొలుత గెలిచెఁ బ్రహ్లాదుండు మాయన్; ధ్రువుండున్
నిలిచె ధ్రువపదశ్రీ నీకృపన్; నిన్ భజింతున్
లలిత కుశలపాత్రున్ బ్రహ్మపుత్రున్ బవిత్రున్. 177

వ. ఇట్లు భక్తికాంత తనను వినుతించుటలు నారదుఁడు సనకాదు
లతోఁ దెలిపెనని సూతుండు శౌనకాది మహర్షుల కెఱింగించిన
నమ్మును లవ్వలి కథావృత్తంబుఁ దెలుపుఁడని యడుగుటయు. 178

శాలిని. శ్రీ కోదండోద్దామసద్రేఖా మనోజ్ఞా!
రాకాచంద్ర శ్రీ విరాజచ్ఛుభాస్యా!
లోకాధారా! సర్వలోకైక వీరా!
సాకేతాధ్యక్షా! ద్విషత్పక్ష శిక్షా. 179

మయూరసారి. భానువంశసోమ! భద్రధామా!
జ్ఞాన విద్వరేణ్యా! సాధుగణ్యా!
దీన లోక రక్ష! దివ్య వీక్షా!
మాని చిత్త రంగ మంజులాంగా! 180

మాలిని. దశరథ నృపబాలా! ధర్మ సంత్రాణశీలా!
కుశికతనయదత్తాకుంఠితాస్త్ర ప్రవృత్తా!
శశివదన మనోజ్ఞా! సాధురక్షా ప్రతిజ్ఞా!
విశదతర సుకీర్తీ! విశ్రుతానందమూర్తీ! 181

గద్య. ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్షవీక్షా సమాసాదిత
కవితాంచిత శ్రీ వెంకట సుబ్రహ్మణ్యదీక్షిత ప్రణీతంబైన
భాగవత మాహాత్మ్య మను ప్రబంధమునఁ
—: ప్రథమాశ్వాసము :—

——

శ్రీ

భాగవతమాహాత్మ్యము

ద్వితీయాశ్వాసము

శ్రీరఘువర! కరుణాకర!
సారసదళనయన! భక్తజనమోహన! శృం
గార రససదన! మదనా
కార! రమాహృదయవిమలకమలవిహారా! 1

వ. అవధరింపుము; సూతుండు శౌనకాది మహర్షుల కిట్లనియె; నట్లు భక్తికాంత వినుతింప నారదుం డాదరమున. 2

ఉ. కౌరవకశ్మలంబణఁచి కాచెను ద్రౌపది, గోపకామినీ
వారము నేలె, నట్టిహరి ప్రాపయి నిన్ గరుణింప కేమగున్?
ధీగతనొందుమమ్మ! వెతదీరకపోదిఁకఁ గృష్ణపాదపం
కేరుహముల్ మదిన్ నిలిపి కీర్తనసేయుము తత్ప్రబంధముల్. 3

సీ. జగములం దమమెల్ల నడలు నీకెమ్మోవిఁ
జిఱునవ్వు వెన్నెల చిలుకుమమ్మ!
తాపసంచయమెల్ల తలఁగుఁగన్నియ నీదు
పలుకులం దమృతంబు నొలుకుమమ్మ!

ఘనసువాసనలు జాఁజల్లొకాను, నీదు వేనలిఁ
గుసుమ శృంగారంబు గూర్చుమమ్మ
పూర్ణేందుకళ నించు పోలఁతి నీమోముపైఁ
దిలకంబు తీర్చి దిద్దుమమ్మ!

తే. గీ. కలఁత విడి నీవు కడగంటఁ గాంచునంత
భువనముల శాంతిసంపదల్ పొదలునమ్మ!
హరికృపాయుక్తి కల్యాణ మడరునమ్మ!
తల్లడిలకమ్మ! భక్తికాంతాలలామ! 4

తే. గీ. కమలనయనుఁడు నిన్ను బ్రాణములకంటె
మిన్నగాఁజూచి నీ కనుసన్న మెలఁగు
నీవు పిలచినఁజాలు నే నెలవునందు
నైన నిలుచును శుభముల నలవరించు. 5

మ. వరలెన్ ముక్తికి సాధనంబులయి మున్ వైరాగ్యమున్ జ్ఞానమున్,
ధరపైఁ గేవలభక్తిఁ గూర్చు కలిలోనన్ బ్రహ్మసాయుజ్య, మం
చరయం జూచియె కృష్ణవల్లభను నిన్నాత్మానురూపంబుగన్
బరమానందచిదేకమూర్తి యగు నా బ్రహ్మంబు సృష్టించెఁగా. 6

వ. అట్లు సృష్టింపఁబడి యీవు. 7

ఉ. ఆయెడఁ గృష్ణుఁజూచి, వినయమ్మునఁ గేలు మొగిడ్చి, పద్మప
త్రాయతనేత్ర! నాదువిధి నానతియిమ్మని కోరునంత నా
హ్వాయముతోడ భక్తపరిపాలన సేయుము, ముక్తి దాసిగా
నీయెడఁ గూర్తు నిన్ను భజియింతురు జ్ఞానవిరాగులన్ సుతుల్. 8

చ. అని హరిపల్కె, నీవు నవు నంటివి, మాధవుఁడున్ బ్రసన్నుఁ డ
య్యెను; మఱి స్వస్వరూపమున నెల్లర నేలి వికుంఠమందు, మే
దిని నిటు నీడరూపమునఁ దీర్చెద విప్పని; ముక్తిదాసియున్
దనయులు తోడుగా ఘనముదంబును గంటివి మున్ యుగత్రయిన్.

మ. కలిలో నాస్తికబాధఁ జిక్కికొని దుఃఖంబంది యాముక్తి యీ
వల నీయానతిఁ జేసి చేరుకొనియెన్ వైకుంఠమున్, రాకపో
కలు సేయుఁ మఱియిప్డు నీతలఁపునన్; కళ్యాణి! ఈ నీ కుమా
రులు నీ పజ్జనె డాగియుందురు కలిద్రోహాభిఘాతవ్యథన్. 10

ఆ. వె. పుడమిఁ దమ్ముఁ జూచు పుణ్యుఁ డొక్కఁడు లేమి
జనులు నగుచు ముసలిబడుగు లగుచు
పడఁతి! నీదు కొడుకు లడరెద; రిల్లైన
చింతవడకు తెఱవ వోకింత గలుగు. 11

క. మానిని! కలియుగ మిది యస
మానము, సులభమ్ము ముక్తిమార్గము దీనన్;
మానిసి మానిసి కొలువ న
దా నిన్నింటింట నిల్పెదన్ శశివదనా! 12

క. వేడుక లొనరించెద నీ
వాఁడను మఱి వేఱు ధర్మవాంఛలఁ గొన; నీ
తోడనుమీ, హరిదాసుఁడు
గాఁడనుమీ, మాట కొక్క గడి దాటినచో. 13

ఉ. ఇమ్మహిఁ బాపులైన నరు లిమ్ముగ నీ కరుణాకటాక్ష సం
గమ్మునఁ బాపమున్ విడి సుఖమ్ముగడింతురు; చరింతురు విష్ణుసౌ
ధమ్మున; నేరి నెమ్మది ముదమ్మున నిల్చునో నీదుమూర్తి, స్వ
ప్నమ్మున నేని వారి నయనమ్ములఁ దాకఁడు నమ్ము కాలుఁడున్. 14

క. భూతప్రేత పిశాచ
వ్రాతము రక్షోఽసురాదివర్గము భక్తి
ద్యోతిత శుభమానసుల న
హో! తాఁకన్ వెఱచి పఱచు యుక్తులిఁకేలా? 15

మ. తపముల్ సేసిరె, జ్ఞానముంగనిరె? వేదప్రోక్త కర్మప్రచా
రపరత్వం బది యింతయేనిఁ గలదే, రాజీవనేత్రున్ రమా
ధిపుఁ జేపట్టిరి గోపకన్యకలు భక్తిం జేసి, యేకాంతభ
క్తిపరీతాత్ములుఁగాక, యాతని విభూతిం గాంచఁగా నేర్తురే. 16

ఉ. ఒక్కటిగాదు రెండనకు మూరక జన్మసహస్రముల్ చనన్
నెక్కొను గొంత సీయెడల నిక్కపుఁ బ్రేమ, మఱెందుఁ గల్గు నా
చక్కని చిద్విలాసయుతి శౌరి సటించు శుభంబు నించు నీ
విక్కలిలోన నిట్టు లెలయింతు మహామహిమానుభావముల్. 17

తే. గీ. భక్తికిన్ ద్రోహమొనరించి పరమసుఖము
గాంచఁగారాదు మూఁడులోకములనేని,
మున్ను దుర్వాసముని యెన్ని బన్నములను
గుడువలేదమ్మ! నీకు దుండుడుకు సేసి. 18

శా. చాలున్ దీర్థములున్ వ్రతంబులు తపశ్చర్యావిధుల్ యోగముల్
చాలున్ గేవలకర్మతంత్రగహనాచారప్రచారంబు చా
ల్చాలున్ జ్ఞానకథావినోదరచనాచాతుర్యముల్ భక్తి కాం
తాలాలిత్యమె ముక్తికాంత ననుసంధానించు నశ్రాంతమున్. 19

వ. అని. 20

ఉ. ఏను వచించు నిమ్మహిమ మెల్లను దా విని పుష్టి నొంది య
మ్మానిని పల్కె ధన్యుఁడవు మామకతాపము వాపినావు; నా
పై నెన రింత యొప్పునె, సెబాసిఁక నీమదినిల్తుఁగాక నా
కూనల నిద్రలేపు మునికుంజర ! నావుడు నేను నయ్యెడన్. 21

—♦ నారదుఁడు జ్ఞాన వైరాగ్యములను మేల్కొలుపుట. ♦—

తే. గీ. క్రమ్మ ముదిమిని మూసిన కన్ను విడక
మెదల కున్న కుమారులఁ గదిసి, హరిక
థామృతము వీనుతీవల నలవరించు
మృదుల కరపల్లవమ్మునన్ మేను నిమిరి. 22

తే. గీ. శ్రుతుల నోంకృతి శ్రుతుల సన్నుతు లొనర్చి,
గీతకృతి పాడి స్వరయోగరీతి విడక,
శ్రుతుల మూలలఁ జేరి విశ్రుతనినాద
చతురతరయుక్తిఁ జప్పట్లు చఱచి చఱచి. 23

క. యోగులకు జోగు మాన్పి వి
యోగుల జోగులను జేయు నూర్జితగుణ సం
యోగులు బ్రహ్మపదశ్రీ
భాగులు వే లెండు లెండు! భక్తికుమారుల్! 24

క. లేరా! జ్ఞానా! లేలే
లేరా! వైరాగ్య! నిద్ర లేరా! వే రా
వేరా! జ్ఞానా! వైరా
గ్యా! రారా! మోక్షపథవిగ్రహారా! యనుచున్. 25

మ. హరిబోధామృత మాధురీకలిత మాద్యద్ధర్మ సంగ్రామరం
గ రసావేశ మనోజ్ఞముల్ విజయ శంఖధ్వానముల్ వీనులన్
జొర నిద్రాలసభావమెల్ల విడునంచున్ నించితిన్ సద్రసో
త్తర వీణాశ్రుతిచాతురీఘటిత గీతాగాన మర్యాదలన్. 26

వ. మఱియు. 27

మ. ఘనయోగానుగతానుభూతి మహిమన్ గల్యాణి కాంభోజి మో
హన హంసధ్వనులన్ విముక్తగళుఁడై యాలాపముల్ సేసి, జి
ల్లునఁ బల్కించితి వీణపైఁ గళలు జాఁలోఁ, నవ్యయానంద సా
ధన సద్యఃకవితానిబంధనములన్ దత్త్వప్రబంధంబులన్. 28

వ. అంతట నా భక్తికుమారులు. 29

చ. ఎగయక తెప్పలెంత యెగయించిన, నాఁకలిఁ జిక్కి, మత్తునన్
జిగి విడి, యెండు కట్టెలటు చేడ్పడి, మై తల పండిపోయి, తె
ల్లఁగ ముదికొంగలట్టుల నలంగుచు దొర్లుచు నావులించి మె
ల్లఁగ నొకమాఱు లేచి మరలన్ నిదురంబడి తూలిపోయినన్. 30

చ. కనుఁగొని వారి దుర్విధిని, గ్రమ్మిన శంక నిఁకేమి సేయ నా
ననుకొని, నిద్రవాయ దకటా! మఱి వార్ధకభూతమెట్లువీ
రిని విడు దైవమా! హరి హరీ! యని మాధవపాదసంస్మృతిన్
గొని వివశుండనై బడలి కొంతవడిఁ గను మోడ్చునంతలో

సీ. కళవళింపకు యోగితిలక! నీ జతనంబు
జతపడు నింక సంశయము లేదు;
సాధువుల్ సాధుపూజాపరుల్ దెలిపిన
సాధనంబును నీవు జరుపుమయ్య!
యుడుగు వీరల నిద్రయును జరావృత్తియు
భక్తియున్ హర్షసంపద గడించి
సర్వవర్ణంబుల సౌఖ్యమ్ము లలరించు
నిది యీశ్వరాదేశ మెఱుఁగుమయ్య

తే. గీ. యనుచు విస్పష్టముగఁ బల్కె నచటిమునులు
వినఁగ, నేను విని కడు వింత గనఁగ,
నుదితసాధుజనామోద మృదులవాక్య
కలనఁ గలకలమనుచు నాకాశవాణి. 32

తే. గీ. కడురహస్యార్థముగఁ బల్కె గగనవాణి
సాధనం బేమొ! అది తెల్పు సాధు లెవరో!
యెందు లభియింతునో యెట్టు లెఱుకపడునో?
ఇపుడు నా చేయఁదగు కార్య మెద్దియొక్కొ! 33

మ. అనుచున్ వారల నచ్చటన్ నిలిపి యేకాంతంతఁ దీర్థాల వెం
టను దారిన్ జడదారులం గనుచుఁ బ్రశ్నల్ సేయ వృత్తాంతమం
తను నాలించెద రంతెకాని యిదమిత్థమ్మంచు లక్షించి, నా
యనుమానం బెడలన్ వచింపఁగల పుణ్యాత్ముండు లేఁ డొక్కఁడున్.

సీ. మీఁదను బనియున్న దీదారి నేవత్తు
తడ వాగుమని తెల్పి దాఁటె నొకఁడు,
అదియట్లనా? మీకు నటు వినంగానయ్యె
నా? మహాత్ములటంచు నరిగె నొకఁడు,
ఆలోచనాసాధ్యమైన యంశం బిది
పొమ్మనె గంభీరముగ నొకండు,
ఇందు మీ రెఱుఁగని దేమి మేమా మీకు
బోధించుటని జారిపోయె నొకఁడు,
ఆ. వె. అవును గాదు నాక యాలోచనము సేయ
మిన్ను జూచె నొకఁడు మన్ను జూచె;
అడలుచుం బరారులైరెల్ల మునులాత్మ
తరతమపరిబోధ నిరతిఁ జాటి. 35

చ. గగనసరస్వతీవదనగహ్వరనిస్సృతవాక్ప్రవాహ మ
ట్లెగసిన, సంశయంపుసుడి నిట్టటులై భువనంబులెల్ల విం
తగతి విచారసాగరమునన్ బడి కొట్టుకపోయె, దారి నా
కగపడదయ్యె నయ్యెడ నహహా! మఱిదయ్యె మెఱుంగునాగతిన్. 36

శా. హాహాకారము పెల్లురేఁగె, సుకృతాహంకారముల్వ్రీఁగె, సం
దేహాందోళితభావవీచికలయందే యూఁగి రాత్మజ్ఞులున్;
మోహాంబంధి తపించె సర్వభువనంబుల్, దేవమౌనీంద్రున
య్యూహామార్గముదాఁటెనే విషయమోహా! యంచుసాగెన్ సుదుల్.

వ. అట్లు నాకథ, 38

ఉ. ఆచెవి నాచెవింబడియె; నక్కట! దీన నుపాయమేమియున్
దోఁచక నారదుండటులఁ దూలుచు నుండ, మనుష్యమాత్రులా
దోఁచినఁ బల్కువారనుచుఁ దోఁచియుఁ దోఁచని మాటలాడుకొం
చేచిన శంకనే చని రటెల్లకు వచ్చినదారి సాధువుల్. 39

వ. అప్పుడు నేను, 40

చ. అలయికమై విషణ్ణమతినై యటు నే బదరీవనాంత భూ
ములఁ దప మాచరింతునని పోవునెడన్ రవికోటికాంతిసం
కలితుల సాధుపుంగవులఁ గాంచితి భాగ్యగతిన్ దపోధురీ
ణుల సనకాదులన్ మిము; మనోవ్యథ కొంతయడంగె నింతటన్.

వ. ఇది మదీయ చరిత్రం బింతవడి జరిగినదెల్లఁ దెల్లమొనర్చితి నిఁక
మీఁద మీరె ప్రమాణమని వెండియు నారదుఁ డిట్లనియె. 42

మ. కనుఁగొంటిన్ మిము బుద్ధిమంతులను యోగశ్రేష్ఠులన్ నందనం
దన సంకీర్తన తత్కథారస సుధా ధారాసమాధీన జీ
వనులన్ మామకభూరిభాగ్యము ఫలింపం బోలు నీనాఁట; న
న్ననుకంపారస శీతలాంతర దృగంతాసత్తి లాలింపరే. 43

క. హరినామస్మృతితత్పరు
లరు మిమ్మిం గాలకృత కళంకం బెప్పుడున్
బొరయదు; పంచాబ్దవయ
స్స్ఫురణన్ బొలిచెదరు పూర్వపూర్వజులయ్యున్. 44

క. మీకనుబొమ ముడివడ హరి
లోకద్వారాధినేతలుంబడి రిలపై,
మీకృప గల్గిన యంతనఁ
జేకొని రున్నతపదంబు చిత్రముకాదే! 45

ఆ. వె. గగన వాణి మాట గతిఁ దోఁచు సాధనం
బేమి? దానినడుపు టెట్లు? భక్తి
సుతులతోడ నెట్లు సుఖములందఁగనేర్చు?
నెల్ల వర్ణములు తరింతు రెట్లు? 46

క. అనవిని హరిదాసజనా
గ్రణి! యోగ ధ్యేయమణి! ఘన విరక్తజనశిరో
మణి! నారద! ధన్యుఁడవీ
వని సనకాదులు నుతించి యనిరిబ్బంగిన్. 47

ఉ. కొందల మంద నేల మునికుంజర! డెందముఁ దార్పుమవ్యయా
నందము; సాధనంబది వినంబడు నింతకుమున్న; లోకమం
దందర భక్తి నూల్కొలుపు టయ్యది శ్రీహరిభక్తుఁడౌట నీ
యందొక వింత గూర్పదు నిరంతరసాధుహితానువర్తనా! 48

ఉ. లోకములో మునిప్రవరులున్ బ్రకటించిరి దారులెన్నొ, య
వ్యాకులతం జరింపనవి స్వర్గఫలంబిడు; మోక్షలక్ష్యమున్
జేకొన నొప్పు గోప్యమగు నిస్తులమార్గము; దానిఁ జూపువా
రేకడనో లభించెద రహీన తపఃఫలభాగ్య సంగతిన్. 49

ఆ. వె. కర్మ ముత్తమంబు గావింపుమని తెల్పు
గగన వాణి మాట గతి యెఱింగి
యిదె వచింతుమేము చెదరని మదిఁ దార్చి
వినఁగదయ్య శుభము గనఁగదయ్య! 50

—♦ సనకాదులు నారదుని సంశయములు వారించుట. ♦—

కం. యాగవితతి, ద్రవ్యతపో
యోగ స్వాధ్యాయబోధ యుక్తిని క్షితిపై
సాగును గర్మవిధాయక
మై; గణ్యం బిందు జ్ఞానయజ్ఞం బొకఁడే! 51

క. శ్రీమద్భాగవత శుభక
థామధురాలాపములు సుధారసమొలుకం
గా మును శుకముఖ గీతము
లై మహిమన్ మించె జ్ఞానయజ్ఞంబదియా. 52

శా. భక్తింగూడి కుమారు లాక్రతువిధిం బాటించినన్ భవ్యమౌ
శక్తింగాంచెద; రిర్వురన్విడు జరా సంత్రాసముల్, సౌఖ్యముల్
భక్తింబొందును, సింహగర్జనము పర్వంబాఱు తోడేళ్ళల
ట్లుక్తమ్మౌ కలికాలకశ్మలము వాయుం దత్కథాధోరణిన్. 53

తే. గీ. జ్ఞానవైరాగ్యలంగూడి సరభసముగఁ
బ్రేమరసయుక్తి నెల్లర వెంటవెంట
నింట నింటను భక్తి చరింపఁగలుగు
ననిన సనకాది మునులతో ననిమొహాని. 54

తే. గీ. వేదవేదాంత ఘోషముల్ వినిచినాఁడ
లలితగతి గీతసదివి మేల్కొలిపినాఁడ
నొక్కఁడేని ప్రబోధంబు నొందఁడయ్యె
కడకు విసివితిః ప్రాణము ల్గడలఁబట్టె. 55

ఉ. భాగవతంబు వృత్తములఁ బంక్తిని బంక్తిని బల్కుపల్కునం
దాగమసారమే వెలయు నంటిరి; యే వినిపింపలేదె య
య్యాగమ జాలమెల్ల! నదియంతయు నిష్ఫలమయ్యె; వెండియున్
భాగవతంబె వించు మని పల్కెద రేమికతంబు తెల్పుఁడీ! 56

చ. కనవినరాని సంశయ వికారములన్ భవదీయ వాగ్విసా
యనమున మాన్పనెంచి, శరణాగతరక్షకు లీరటంచునున్
గని యిటు సాహసంబు నొడిగట్టి, వితర్కము సేసినాఁడ నన్
గనికర మూని కావుఁ డెదఁగల్గిన సంశయముల్ దొలంగఁగన్. 57

వ. అనిన విని సనకాదులమ్మునికిట్లనిరి; 58

క. వేదోపనిషత్సారం
బాదట భాగవతమయ్యె నైనను వేత్రై
వేదాదులకున్ మీరిన
స్వాదుఫలం బిచ్చు భాగవతము మునీంద్రా! 59

సీ. తరుల నామూలంబు విరిసిన సారమె
ల్లను ఫలంబుల నానఁజనెడునట్లు
క్షీరంబులఁ నేయి వేరై హవిస్సుల
సురలకు రసవృష్టి గురియునట్లు
ఇక్షుగర్భంబునం దెనసియు మించి చ
క్కెరయందె చవి చాలఁ బరఁగునట్లు
సుమములందలి మరందము తేనెపెఱయందుఁ
జిందువాఱుచు విందు సేయునటులు
తే. గీ. వేద వేదాంతములనెల్ల వెలసియున్న
సారమదియంత యొకటిగాఁ జేరి, వేఱ
భాగవత సత్కథారూప భవ్యఫలము
మించు రుచి మించునన్న శంకించు టేల? 60

తే. గీ. ఆత్మవిజ్ఞాన దీక్షితుండవై నయట్టి
వ్యాసుఁ డంతటివాఁడు విభ్రాంతిపడఁగ,
కలఁత విడ నీవు నాల్గు శ్లోకముల భాగ
వత పురాణార్థ సిద్ధాంత తతి నొడివితి. 61

ఉ. అయ్యెడ బాదరాయణు హృదంతరతాపము వాపినట్టి నీ
కియ్యెడ విస్మయం బొదవు టేటికొ? పై మముఁ బ్రుచ్చు సేయుటే
మయ్య! యశేష దుఃఖ పరిహారక మాధవ పుణ్యలీలలన్
దియ్యము గూర్చు భాగవత దివ్యపురాణము విన్నఁ జాలదే.

వ. అనిన విని సురముని యమ్మునివరుల నిట్లని వినుతించె. 63

మత్తకోకిల.
ఘోర సంసృతి దావ వహ్ని నిగూలి మ్రిందెడువారి కె
వ్వారి దర్శన భాగ్య సంగతి భద్రముల్ సమకూరు; న
వ్వారి మి మ్మహిరాజకీర్తిత వారిజాక్ష కథా సుధా
సార తోషణులన్ కృపారుచి జాల్కానన్ శరణొందెదన్. 64

మ. బహుజన్మార్జిత భాగధేయ గరిమన్ బ్రాపించు మిత్రుండు, న
న్నహ మజ్ఞాన తమో వికారపటలీ పాటచ్చరుండై; మన
స్స్పృహణీయంబు వివేక కాంతి యచటన్ జెల్వారు నద్దాన భీ
రహితంబైన పదంబుఁ జేరఁగల రార్యశ్రేణి! నిక్కంబుగన్. 65

వ. ఇట్లు నారదుఁడు వినుతించెనని సూతుఁడు శౌనకాదులకుం
దెల్పిన ననంతర కథావిధానం బానతీయవే యని వారలడుగు
టయు. 66

శా. శ్రీ సీతాస్మితచంద్రికామృత సరోశ్రేఖాగ్రశృంగార హే
లా సోపాన పరంపరా విహృతి లీలారాజహంసాకృతీ!
కౌసల్యావ్రత సార సంభృత లసత్కల్యాణమూర్తీ! శుభా
వాపీభూత మునీంద్ర సుందరమనః పంకేరుహేందిందిరా! 67

మంజుభాషిణి. అవనీసుతాప్త! పవనాత్మజార్చితా!
పరివీల నీరద విభావిభాసితా!
భవనీరధి ప్రచుర భంగ భంజనా!
నవనీత సన్నిభ మనస్సరోరుహా! 68

కవిరాజ విరాజితము.

అమల మునీంద్ర హృదబ్జ విహార స
మాదర! సారదయాశరధీ!
సముదిత శౌర్య విశాల! దిశాచల
సంగత సాంద్రయశఃపరిధీ!
కమల నిభానన! గాధితనూజ మ
ఖ ప్రతిపాలన కార్యరతీ!

ప్రముదితభక్తపరాయణ! సత్కవి
రాజవిరాజిత గ రమ్యకృతీ! 69

గద్య. ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్షవీక్షా సమాసాదిత
కవితాకలాంచిత శ్రీ వెంకట సుబ్రహ్మణ్యదీక్షిత ప్రణీతంబైన
భాగవత మాహాత్మ్య మను ప్రబంధమునఁ
ద్వితీయాశ్వాసము

॥ శ్రీ ॥

భాగవత మాహాత్మ్యము

మూడవ యాశ్వాసము

శ్రీజానకీ ముఖాబ్జ
భ్రాజత్కస్తూరికా కరంబిత కరుణో
త్తేజి దృగంచల వీక్షా
రాజీ! రాజద్గుణాకరా! రఘువీరా! 1

వ. అవధరింపుము; సూతుండు శౌనకాదులతో నిట్లనియె నట్లు
నారదమహర్షి సనకాది మునికుమారులవలన భాగవత మహి
మంబు విని; 2

తే. గీ. జ్ఞానయజ్ఞం బొనర్తు మీఁయాన శుకక
థా సుధా మాధురీ సముదార ఫణితి
పూని; యీ భక్తి వైరాగ్యఁ బోధములకు
నవని శాశ్వత సంస్థానఁ మమరుకొఱకు. 3

క. ఆయాగ మెందు జరుపుదు?
నేయది తన్మహిమ? మఱియుఁ నెన్ని దినంబుల్
సేయం దగు క్రతు? వయ్యది
యీయెడ వేదజ్ఞు లీరఁ దెఱిఁగింపుఁ డనన్. 4

వ. వినయ వివేక లక్షణ లక్షితుండ వగుట నీ కది వినిపింతు మని
యమ్మును లిట్లని తెలుపం దొడంగి ర దెట్టు లనిన; 5

క. నానాసురర్షి సిద్ధ
స్థానంబై, వివిధ తరు లతా సంతానం
బై, నవకోమల వాలుక
మై, నూతన హేమపంకజామోదంబై. 6

క. ఆనందవనం బనఁగా
నానందద మగుచు నలరు నమరనదీ ద్వా
రానన్ గుప్తంబై; పగ
మాని యఖిలజీవకోటి మను నట శాంతిన్. 7

వ. అచట; 8

ఉ. నందకుమార సారతరనవ్య కథా మధుర ప్రసంగ మా
నందము గూర్ప జ్ఞానసవనంబున దీక్ష వహింపు మానిరా
డ్బృందము తోడుగాఁగఁ; గనువిందగు నందముయౌవనంబు నొం
దం దగురీతి భక్తియును నందనులుం దనియం గలా రటన్. 9

తే. గీ. భాగవత సత్కథావార్త పరఁగు నెచట
నచట భక్తి నటించు నవ్యాజరక్తి
శ్రీశుక కథాక్షరం బింత చెవిని బడినఁ
జెలఁగి యిమ్మువ్వురకుఁ గ్రొత్తచేవవచ్చు. 10

వ. అని పలికి; 11

—: సనకాదులు సప్తాహమొనర్చుట :—

చ. సనకసనందనాదిముని౯సంతతి నారదుఁ గూడి నందనం
దనచరితామృతాప్తికయి ౯ తత్పరతన్ సురవాహినీతటం
బున కరుదెంచి రంతటన ౯ మూఁడుజగమ్ములనున్ బ్రమోదసం
జనిత జయస్వనంబొలసె౯ జాల్కొనె మంగళ తూర్యనాదముల్. 12

తే. గీ. భాగవత సత్కథాసుధా ౯ పాననిరతు
లైన శ్రీవిష్ణుభక్తు ల౯త్యాదరమునఁ
బరువులిడి క్రిమ్మగానంద౯పరత యజ్ఞ
వాట మెల్లను దొలుత నా౯ర్భాట మెసఁగ. 13

తే. గీ. భృగువసిష్ఠ విశ్వామిత్ర ౯ పిప్పలాద
పరశురామ పరాశర ౯ వ్యాసగౌత
మాత్రిజ మృకండుతనయ మే౯ధాతిథులును
జహ్ను శాకల జాజలి ౯ చ్యవన ముఖులు. 14

క. దేవలుఁడు దేవరాతుఁడు
నావల ఛాయాశుకాదు ౯ లరుదెంచిరి భ
క్త్యావేశమునం దమ శి
ష్యావళితో సుతులతోడ ౯ నాత్మసతులతోన్. 15

తే. గీ. వేద వేదాంత మంత్ర తంత్రాదికమ్ము
లాగమ పురాణ కథలు గంగాది నదులు
పుష్కరాది సరస్సులు పుణ్యభూము
లురువనము లద్రి దిశలు రూపొందివచ్చె. 16

తే. గీ. నాగలోకంబు దేవ గంధర్వ కిన్న
రులు నరుగు దెంచి క్రిమ్మ రెవ్వాలననేని
భారమున రాని వారి సంభావనమ్ము
జరిపి రప్పించె భృగుఁ డాత్మశక్తివలన. 17

వ. అంతట, 18

తే. గీ. యజ్ఞదీక్షితులై సనకాదిమునులు
నారదుం డిడు భద్రాసనముననుండి
జన వినతు లందుకొని, కొని ఘనసమాధి
నీరజాక్షు పద ధ్యాన నిరతులైన. 19

తే. గీ. వైష్ణవ విరక్త సంయమి బ్రహ్మచారి
వరులు ముం; దగ్రపదమున సురమునియును
దేవతలు వేదశాస్త్రముల్ తీర్థములును
గదిసి రింతట నంతటఁ గాంత లొకట. 20

తే. గీ. శాంతరసికాయ తే నమ స్సర్వకామ
దాయ కృష్ణాయ మోక్షసంధాయకాయ
దళిత భవ బంధనాయ కందళితభక్తి
భావ గమ్యాయ సౌమ్యాయ భద్రదాయ. 21

తే. గీ. నిర్వికల్పాయ కల్పాంత నిర్విశేష
శేష తల్పాగ్ర శయనాయ శ్రీధరాయ
సకలకల్యాణ నిలయాయ సన్నుతాయ
దివ్యలీలావతారాయ తే నమోఽస్తు. 22

తే. గీ. అమలమునిరంజనాయ నిరంజనాయ
అఖిల భయభంజనాయ తమోఽంజనాయ
అంజనాపుత్రసేవ్యాయ కంజలోచ
నాయ తుభ్యం నమోఽస్తు నారాయణాయ. 23

దే. గీ. సచ్చిదానంద! గోవింద! జయముకుంద!
జయ కృపాకందళితమతే! సాధుబృంద
వందనీయపదాబ్జ! సంక్రందనాది
సకల బృందారకస్తుతిచయవినోద! 24

తే. గీ. వేదవిజ్ఞేయ! సర్వసంవిద్విధేయ!
జయ విజయసారథే! జయ సరసగేయ!
జయ జయ మహాప్రతాప! దుర్జయ! దురాప!
జయ జయ తమఃప్రదీప! చిన్మయకలాప! 25

మత్తేభ గర్భసీసము.
సు (విలసన్నీరద శోభితాంగక! జగ
ద్విఖ్యాత శౌర్యోన్నతీ!) జోహారు
ప్ర (చలదిందీవర పత్రలోచన! యశ
శ్చంద్రాంచితపాంచద్దిశా!) జోహారు

వి (దళిత ప్రత్యర్థివీర విక్రమ! కృపా
ధౌరేయ భావాంచితా!) జోహారు
స (లలిత శ్రీ శుక సంభృతాద్భుత కథా
లావణ్య సారాకరా!) జోహారు

తే. గీ. శ్రీమనశ్చారుకుముదశశీ! జోహారు
సాధుమానసరాజహంసా! జోహారు
నవ్యవనమాలికాభరణా! జోహారు
దేవకీలబ్ధ పుణ్యాకృతీ! జోహారు. 26

తే. గీ. అని నమోవాకములు జయధ్వనము లొలసె
శంఖదుందుభి నిర్ఘోష సమితి మొరసె
చూర్ణ లాజంబులున్ సుప్రసూన వితతి
రాసులై నిండె నయ్యజ్ఞ రంగమందు. 27

ఉ. క్రిందుగఁ గూడి కల్ప సుమరాసుల నించుచు వచ్చిరంత నా
నందము మీర జ్ఞాన సవనంబును జూచి తరింపఁగోరి సం
క్రందన ముఖ్యులౌ సురలకల్మషభక్తి విమానయానులై;
యందఱు నేకచిత్తులయినంత మునీంద్రులు పల్కి రివ్విధిన్. 28

— సనకాదులు భాగవత ప్రభావము నారదునకుఁ దెల్పుట —

ఉ. అంబుజసూతి ముద్దుకొడుకా! వినుమయ్య శుకాగమప్రభా
వం; బెది యొక్కమారు చెవిఁబట్టినఁ జాలరచేత ముక్తి ని
క్కంబగు; నక్కథాశ్రుతి సుఖంబునఁ దేలిన భక్తుచిత్తప
ద్మంబున నంబుజాక్షుఁడు ముదంబొనగూర్చుచుఁ దాండవించెడిన్.

తే. గీ. శుకుని వచనామృతము చెవిసోకు వఱకు
నెంతయేడ్చిన నేని దేహికి దురంత
జనన మరణాది ఘోర సంసార చక్ర
మునఁ బరిభ్రమణంబు తప్పనిదె సుమ్ము. 30

తే. గీ. శ్రుతులు వల, దేల శాస్త్రసంతతులగోల ?
భ్రమకు మూలములౌ పురాణము లవేల ?
భాగవతకృతి ముక్తి సంపద ఘటించు
నంచు నన్నింటిమించి గర్జించుచుండ. 31

తే. గీ. శుకుని వచనామృతము చెవి సోకునంత
వఱకు దేహికిఁ బాపసంబంధముండు;
నెచట భాగవతము పఠియింతు రా గృ
హంబు తీర్థంబు పావన మఘహరంబు. 32

ఉ. భాగవతంబు నర్ధ పరిపాటిఁ బఠించిన జన్మకోటులన్
మూఁగిన పాపముల్ విడు, నపూర్వమహాధ్వర పుణ్యలబ్ధియున్
గాఁగల దందు శ్లోకమొ, సగం బొ, సగంబుసగంబొ, పాడినన్
వీఁగు నశేష మోక్షపదవీగమన ప్రతిబంధ తంత్రముల్. 33

తే. గీ. మరణవేళను శుక కథాక్షరము విన్నఁ
జాలు వైకుంఠ మందిచ్చు శౌరిమెచ్చు
కనకసింహాసనమున భాగవతమునిచ్చి
భక్తున కొసంగ సాయుజ్య పదవి దొరకు. 34

మ. జననం బందినదాది శ్రీ శుక కథాసారామృతం బింతగ్రో
లని జన్మం బది గార్దభశ్వపచ తుల్యం బట్టి నీచాత్ముఁడా
మనుజుం డుండియు లేనివాఁడనఁదగున్ బాపాత్ముఁ డవ్వాఁడు నే
దినికిన్ దల్లికి భారభూతుఁడనుచున్ నిందింతురి దేవాళియున్.

చం. తపముల నేదిరాదు, మఱిదక్కదు యోగములన్ సమాధులన్
జపముల నే ఫలం బొదవఁజాలద దంతయు నశ్రమంబుగా
నుపగత మాను సప్త దివసోజ్జ్వల పుణ్యకథానియుక్తి చే
నిపుడపుడంచు హద్దు లిడనేల వినుండిది యెల్లవేళలన్. 36

వ. ఆయువల్పంబగుటయు రోగాదులవలనిభయంబధికం బగుటయుఁ
గారణంబుగా, 37

తే. గీ. మానసిక వృత్తి నిలువమి, మంచి నియమ
శక్తి నడువమి, దీక్షయుంబట్టువడమి,
కలియుగమువారు సప్తాహ కల్పమునను
దీని వినుఁడంచు శుకుని యాదేశ ఫణితి. 38

తే. గీ. శ్రద్ధమెయినెవ్వ మాఘమాసమున విన్న
నేఫలం బిచ్చు శుకకథ; యా ఫలంబు
నెల్ల సప్తాహయజ్ఞమందేర్పరించెఁ
గరుణ శుకమౌని కలికాలకలుషమడఁగ. 39

ఉ. ఎప్పుడొ కోటిపుట్టువుల ఽ నేర్పడు పుణ్యవిశేషసంగతిం
దప్ప లభింప దీశుకకథానక, మట్లొకవేళ నబ్బినా
యిప్పుడు నప్పుడంచనక ఽ నెల్లపుడున్ వినఁజెల్లు; సత్యమున్
దప్పక బ్రహ్మచర్యవిధి ఽ దాటక సప్తదినాధ్వరంబులన్. 40

చ. తపముల నేదిరాదు మఱేదక్కఁడు యోగములన్, సమాధిచే
జపముల నేఫలం బొదవఁ ఽ జాల, దదెల్లయు నశ్రమంబుగా
నుపగతమౌను సప్తదివసోజ్జ్వల పుణ్యకథాప్రసక్తిచే;
నపరిమితంబు తన్మహిమమంతయు నేము నుతింపనేర్తుమే. 41

చ. వ్రతములకంటె యోగపథ ఽ వర్తనకంటెఁ దపంబుకంటెనున్
గ్రతువులకంటె ధ్యానముల ఽ కంటె వివేకముకంటె యోగసం
గతవిధికంటెఁ దీర్థముల ఽ కంటెను గర్జనముం బొనర్చు న
చ్యుత చరితాధ్వరం బఖిల ఽ సూరిజనస్తవనీయపుణ్యమై. 42

క. గర్జించున్ గర్జించు స
మూర్జిత గతి సప్తదిన కథోదితమహిమం
బార్జవమున ఘనగర్జా
స్ఫూర్జన్మహిమంబ దెల్లఁ ఽ బొగడవశంబే? 43

క. అరరే! యేమని తెల్పుదు
మరవిందదళాక్షువరకథాధ్వరదీక్షా
స్ఫురదురుగర్జారవ మఘ
హార మభయద మనుపమాన ఽ మానందదమున్. 44

వ. అనిన విని శౌనకుఁడు; 45

క. నిశ్శ్రేయ శ్శ్రేణికి మో
గశ్రీకి నిదానమైన కథయిది ము, న్నే
యాశ్రయమునుండి పుట్టెనొ
యశ్రమమునఁ దెలుపవలతు నని యడుగుటయున్. 46

వ. సూతుఁ డతని కిట్లనియె. 47

చ. హరి ధరణీభరం బుడిపి యాత్మపదంబున కేగువేళఁ జె
చ్చెరఁజని యుద్ధవుండనియె శ్రీపతికంజలిసేసి, "మాధవా!
యరుగుచునుంటివీవు కలి యల్లదె పైకొనుచుండె సాధులున్
దురితనియుక్తి క్రూరులయితోఁచెద రిక్కలికాల సంగతిన్. 48

వ. మఱియు, 49

శా. గోరూపంబుననున్న మేదిని వడంకన్ బర్వుచే, దిక్కునున్
లేరెవ్వారిట భక్తవత్సల! దయన్ నిల్వంగదో యీ నిరా
కారుండున్ మఱి చిన్మయుండవయి భక్తశ్రేణిఁ బాలింప సా
కారుండున్ సగుణుండవై తివికదా ! కంజాక్ష! లక్ష్మీపతీ! 50

క. నీవారు నిలువఁజాలరు,
నీవేగిన నిర్గుణైక నియమార్చనలన్
భావంబుసారదు, భక్తుల
కావంతయు సుఖము గలుగ దరయుము కృష్ణా! 51

చ. అన విని యుద్ధవానుమతి నంబుజలోచనుఁ డాశ్రిత ప్రజా
వన విధికై ప్రభాసమున భాగవతాంబుధి నాత్మ తేజముల్
బనుపడఁజేసె; నట్లు హరి మంగళరూపమె వాఙ్మయాకృతిన్
దనరెను; విన్ననన్ జదివినన్ గనినన్ దురితంబడంచుచున్

మ. జగతిన్ ముక్తివిధాయిసాధనములన్ సప్తాహ మత్యుత్తమం
బగుఁ; గామాద్యరివర్గముల్ గెలువ నోపన్ సద్దాన, దారిద్ర్యముల్
వగపుం బాప మభాగ్యముం దొలఁగు, దానంగాక శక్యం బదె
ట్లగు వేల్పుల్ దరియింపలేని హరిమాయన్ దాటిపోనిక్కలిన్

మ. అని యమ్మౌనివరుల్ నగాహ మహిమంబారీతి విన్పింప, నం
దనులున్ యౌవనమొందితన్ గదియ, నానందంబునన్ బద్మలో
చన! గోవింద! ముకుంద! కృష్ణ! నృహరే! శౌరే!మురారే!హరే!
యనుచున్ భక్తియు చెంగునన్ దరిసెనొయ్యారంబుగాఁదత్సభన్

ఉ. అంతటఁ బ్రేమమూర్తియు సమంచితసుందరవేషయున్ రమా
కాంత కథార్థభూషిణియుఁగా, నరుదెంచిన భక్తిఁజూచి యే
చెంతనునుండివచ్చె? నెటుచేరె మునీంద్రసభాంగణంబు ని
య్యంతియటంచునన్ బలికి రెల్లసదస్యులు సమ్మదమ్మునన్.

వ. అంతట, 56

క. తనయులు భక్తియు నిటు సొం
పెనయుటకుఁ గథార్థమొకటి హేతువటన్నన్
విని భక్తియు ఘన వినయ
మ్మున నప్పుడు సనత్కుమారమునికిట్లనియెన్. 57

మ. కలిదౌష్కర్మ్య నిదాఘతప్తనయి యాకంపించు నాపై భవ
ల్లలితాలాప సుధారసంబు గురియన్ లావణ్యముంబుష్టియున్
గలిగెన్; బ్రహ్మవిదగ్రిణుల్ దెలుపుఁడింకన్ నేను నాబిడ్డలున్
జలుపంగా దగు కార్యమెయ్యది? నివాసంబేదియో మాకిలన్.

వ. అనిన నమ్మునికుమారు లిట్లనిరి. 59

మ. హరి సారూప్యమొసంగి భక్తులకుఁ బ్రేమైకామృతావాప్తి దు
ర్భర సంసారరుజల్ హరించుచును ధైర్యంబూని, యానందసుం
దర రూపంబున విష్ణుభక్త జనహృత్పద్మాలయాస్థానివై
పరిపాలింపగదమ్మ లోకముల నంబా! భక్తికన్యామణీ! 60

వ. అట్టి సమయమునందు; 61

తే. గీ. ఇలను గలి పాపమే, రాజ్య మేలు నైనఁ
గడక నీవంకఁ గన్నెత్తి కాంచ వెఱచు
ననిన విని, భక్తి హరిదాస జనమనోఽబ్జ
రంగముల నెలకొనెఁ బ్రేమ చెంగలింప. 62

చ. ధనము లవేల శ్రీహరి కథారసభావిత భక్తియోగ సా
ధనధన మేరికిం గలుగు ధన్యులు, వారె ధనాఢ్యు లబ్జలో
చనుఁడు స్వలోకము న్విడిచి సత్వర మేగి తదీయచిత్తమం
దనమగు భక్తిసూత్ర పరిణద్ధ మనోహర చిత్ప్రకాశియై. 63

మ. ఇది బ్రహ్మాత్మకమైన భాగవత మింకే దేసర్వధర్మమ్ములున్
బదిలం బైసవి, సర్వకర్మఫలముల్ బ్రాపించు నర్థంబుతోఁ
జదువన్ విన్న నరుండు మాధవునితో సారూప్యముం బొందుని
య్యదిగా కన్యములైన ధర్మము లవేలా ముక్తి సాధింపఁగన్. 64

వ. అని సూతుండు శౌనకాదులకుఁ దెల్పిన వారు నాపైఁ గథా
విధానం బానతీయవే యనుటయు; 65

క. రామా! రఘుకుల జలనిధి
సోమా! కలికలుషహారి సుకవినుతకథా
స్తోమా! ప్రేమామృతహిమ
ధామా! శృంగారసీమ! తారకనామా! 66

మ. స్రవదానందరసాశ్రుపూరతరళ ప్రస్విన్న నేత్రామర
ప్రవరోద్గీత దశాస్యశిక్షణకళా చాతుర్య గాథాస్తుతి
శ్రవణోద్వేల్ల దమంద రాగ రచనాంచచ్ఛ్రీకటాక్షోదయ
చ్ఛవినీరాజిత సుస్మితాననసరోజా! రామచంద్రప్రభూ! 67

గద్య. ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్షవీక్షా సమాసాదిత
కవితాకలాంచిత శ్రీ వెంకట సుబ్రహ్మణ్యదీక్షిత ప్రణీతంబైన
భాగవత మాహాత్మ్య మను ప్రబంధమునఁ
—: దృతీయాశ్వాసము :—

శ్రీ

భాగవత మాహాత్మ్యము

చతుర్థాశ్వాసము

శ్రీకర కరకమల! కవిక
లాకలితాద్భుత యశో విలాస! సుహాసా!
సాకేతాధిప! రిపుజన
భీకర వరఖడ్గబంధ విహితోల్లాసా! 1

వ. అవధరింపుము; సూతుండు శౌనకాది మహామునుల కిట్లనియె;
నట్లు సనకాది మునికుమారులు భాగవత మహిమంబు వినిపించు
సమయంబున, 2

తే. గీ. విష్ణుదాసుల మనసులు విమలభక్తి
రసపరిష్కార మొందిన రహినెఱింగి,
భక్తవత్సలుఁడౌ భగవానుఁ డాత్మ
లోకమందుండి వచ్చి యాలోనఁదోఁచె. 3

వ. అంత, 4

సీ. కౌస్తుభవనమాలికాసమంచితవక్షు
నంబుదశ్యాముఁ బీతాంబరధరుఁ
గాంచీకలాపసంకలితు నూర్జితవేషు
మకరకుండలు రత్నమయకిరీటు
స్మరకోటిలావణ్యధరుఁ ద్రిభంగీకృత
సుందరాకారు రాకేందువదను
మురళీధరు వినూత్న హారిచందనాంచితు
సచ్చిదానంద భాస్వత్స్వరూపుఁ
తే. గీ. గనిరి భక్తులు తమ మనఃకమలములను;
స్వర్గవాసులు నుద్ధవ ప్రభృతు లక్క-
థాశ్రుతిసమాదృతిం వచ్చి దాఁగిరచట
జయజయనినాద మలమె దిక్చక్రమెల్ల. 5

వ. అప్పుడు నారదుఁడు సనకాదులం గని, 6

ఉ. దేహము గేహముం బ్రియసతీసుతమిత్రసమాజసంగత
స్నేహము,విస్మరించి యిటు నీరజనాభకథారసైక స
మ్మోహితులౌచు సభ్యజనముల్ పశుపక్షులు మూర్ఖులుంగలి
వ్యూహముదాటి రిక్కథకుఁ బోలికయున్నదె చిత్తశోధనన్. 7

శా. తోరంబౌకృప, మారలిక్కలికృత ద్రోహానలజ్వాల చ
ల్లారంజేయ సమున్నతిన్ నిలిచి సప్తాహోధ్వరశ్రీకథా
ధారావృష్టిని బైపయిం గురిసి రార్తత్రాణపారీణు! లె
వ్వారెవ్వారు విశుద్ధులైరిదివిరం వారిం బ్రశంసింపుఁడీ! 8

వ. అని యడిగిన నమ్మునికుమారు లిట్లనిరి. 9

తే. గీ. ఘోరపాపస్వభావులాచారదూరు
లనృతవాదులు ప్రబలకోపాగ్నిదగ్ధు
లమితకాముకు లతికుటిలాత్ములైనఁ
గలిఁదరింతురు హరికథాక్రతునియుక్తి. 10

తే. గీ. పతితు లాశ్రమ ధర్మ వివర్జితులును
దంభమాత్సర్య హింసా విధాయిమతులు
గురుజన ద్రోహులుం గడు క్రూరులైన
గలిఁదరింతురు హరికథాక్రతునియుక్తి. 11

తే. గీ. త్రికరణంబుల మలిన వృత్తిం జరించి,
మాయలంగూడి, పరవధూ మాన్యధన స
మూహములఁ గొల్లగొనునట్టి మూర్ఖులైనఁ
గలిఁదరింతురు హరికథాక్రతు నియుక్తి. 12

వ. వెండియు వినుం డియ్యర్థంబున దురితాపనోదన సాధనంబైన
యితిహాసంబుగల దదెట్టులనిన; 13

—♦ ఆత్మదేవుఁడను బ్రాహ్మణుని చరిత్రము. ♦—

చ. కలదఁట తుంగభద్రనదిగట్టునఁ బట్టణ రాజ మొక్కఁ;డ
వ్వలనున నాల్గువర్ణములు స్వస్వకులోచిత ధర్మబద్ధులై
యలరుచు నుందు రెం దనృతమన్న దెఱుంగక; యప్పురంబునన్
గలఁడొకఁ డాత్మదేవుఁడనఁగాఁ దగి విప్రవరుండు విశ్రుతిన్. 14

శా. శ్రౌతస్మార్తములన్ సమగ్రుఁడు, శ్రుతి ప్రావీణ్యసంపత్తిలో
నేతన్మాత్రుఁడు గాఁడు, భానుసముఁడై యింపారు, నవ్వీట భి
క్షాతంత్రంబునఁ గాలముం గడుపుచున్ సంపన్నుఁడై యుండి, వి
ద్యాతీర్థుం డతఁడార్యలోకహిత వృత్తం బత్యుదాత్తంబుగన్. 15

వ. ఆ భూసురునకు దుంధులి యను భార్యగల దది. 16

సీ. కొలము గల్గిన దందములకుఁ దావల మింటి
పని చక్కఁబెట్టు నేర్పునను జాణ
మన సొకప్పుడును మెత్తన గాను, నీచురాల్
మగనిమాటకు మఱు మాట వెదకు
తనయన్నమాట నెట్టన నిల్పుకొనఁ జూచు
కయ్యంబునకు మున్న కాలుదువ్వు
నూరి గాథలకు వీనొగ్గు క్రూరత్వంబు
వదరుబోతుతనంబు పట్టివిడదు

తే. గీ. ఇట్టి సతిఁగూడి ప్రేమ దానెరపుకొనుచు
మను నతఁడు; వారి కర్థ కామములనింటఁ
బాడి పంటల భోగ్యసంపదల నింత
గూరదు సుఖంబు సంతతి కొఱతవడుట. 17

తే. గీ. గుడులముఖమండపంబులన్ గూర్కువెట్టి,
కనఁబడిన రాతికిన్ మ్రొక్కి, కతలెఱింగి
మొఱఁగి యశ్వత్థముల చుట్టుఁ దిఱిగి తిఱిగి,
ధర్మములు సేసి రెన్నో సంతానకాంక్ష. 18

క. శకునముల నడిగి, సాము
ద్రికములకుం జేతులిచ్చి ƒ తీరని వెత నూ
రక వెచ్చించిరి విత్తం;
బోక మార్గమె వెఱ్ఱియాస ƒ కూరటయున్నె? 19

క. ఆవుల గోవుల బంగరు
ప్రోవుల వలువలను దాన ƒ ములఁ బేదలకీ
సీవుల సగమయ్యెన్ సిరి;
యావల సగమయ్యె మేను ƒ నయ్యె విధులన్. 20

వ. ఇట్లెంత సేసిన సంతతి గలుగమికి వగచి యా బ్రాహ్మణుఁడు, 21

చ. అడవుల సంచరించుచు, నొకప్పుడు వేసవి మండుటెండలన్
బడుగయి దప్పితీర్చుకొని ƒ వారిఁ దటాకమునొడ్డునందు; న
ప్పుడుయతియొక్కఁడెయ్యెడకొ ƒ పోవుచుడాసియెవండవొక్కఁడయీ
కడ నిటు లారటంపడెదు ƒ కారణమేమని పల్కరించినన్. 22

వ. విప్రుఁ డయ్యతికి సవినయంబుగ వందనమాచరించి, 23

మ. మునునేఁ జేసిన పాపకర్మ మిది; నా ƒ పూర్వుల్ దివిన్ గోరు వె
చ్చని యశ్రూదకమాని నిల్వవలసెన్; ƒ తప్తాత్మ దేవులున్ దేవులున్
గొన రే నేమిడినన్; విషాదగతి నాకుం బ్రాణముల్ వోకయి
వ్వని కేతెంచితి సంతులేని సిరులన్ ƒ వాంఛామదం బారినన్. 24

ఉ. సంతతిలేని జీవితము సంతతిలేని గృహంబు సంపదల్
సంతతిలేని వంగడము సంతత నింద్యము లందు; రయ్య దే
వింతయొ నేను ధేనువును బెంపఁగ నద్దియు గొడ్డుపోయె; నా
యంతన నాటినట్టి తరువా ఫలియింప దదెన్ని యేండ్లకున్. 25

మ. ఫలమందున్ మఱిడిందు, చిత్రమగు నిర్భాగ్యంబహో గొడ్డుబో
తులజన్మం బొక జన్మమే యని కడుం దుఃఖింపఁ దత్కాలమం
దలివారిల్ యతి యోగదృష్టిఁగని, సంతానంబు నీకేల ని
చ్చలు సంసారము దెగించి మోక్షపదమున్ సాధింపు సన్యాసివై.

మ. సగరుం డంగుఁడు నాదిగాఁగల నృపుల్ సంతానముం బొంది,పొం
దగలేరైరి సుఖంబు; సంసృతి దురంతం బంతమేలేని క
ర్మగతిన్ జిక్కులపాలుగాకుము, పరిజ్ఞానాగంపు రోగంబు చ
ల్లగ ఖండింపు వివేక మౌషధముగా లక్షించి భూమీసురా! 27

వ. అనిన నవ్వెఱ్ఱిబాపఁడు, 28

తే. గీ. వలవను వివేక మే బిడ్డవలతుఁగాని
నాకుఁ బసలేని శుష్క సంన్యాసమేల
పుత్ర పౌత్రయుతుండు పో పుణ్యుఁడెందు
కాదనినఁ బ్రాణ మిప్పుడే కడకవిడుతు. 29

మ. అని కోపించిన విప్రుఁ జూచి యనె నిట్లయ్యోగియున్ ధాతవ్రాఁ
తను మాయించిన చిత్రకేతునకు వంతల్ గల్గెఁ బో మున్ను నీ
కును సంతానము సప్తజన్మములకున్ గూడంగబో దట్లైతె
నను నిన్నర్థిని ద్రోసిపుచ్చుటకు డెందం బొప్పదయ్యెన్ ద్విజా! 30

వ. అటుగావున నీకొక దివ్యఫలం బిచ్చెద; నది నీభార్య కిచ్చి భక్షింపం
జేయు మద్దానఁ దనయుండు గలుగఁగలఁడు, మఱియు నిది దిని
నది మొదలుగ, 31

తే. గీ. సత్యమున్ దయ దానంబు శౌచమూని,
యేకభుక్తంబు గావించి యింతి యొక్క-
వత్సరమ్ము వ్రతమ్మూన వంశకర్త
యైనకొడుకును గాంచు నియ్యది నిజంబు. 32

చ. అని యతి యేగె, నంతద్విజుఁ డచ్చెరువున్ ముదమున్ మనంబునన్
బెనఁగొన నింటి కేగి, సతిఁబిల్చి కుమారకుఁ గాంతుగాని తె
మ్మని సరసంబులాడి ఫలమామె కరంబులఁ బెట్టి వెండియున్
వినిచె వ్రతంబు పూనువిధి విస్తృతరీతి యతీంద్రుమాటగన్.

వ. దుంధులి మగనిమాటలు విని. 34

కం. పిడుగడచినట్టులై, దుం
దుడుకుదనం బడరఁ, దొడరి దుఃఖాశ్రువులున్
జడిగొని పయ్యెద దడియఁగ,
కడుఁగలగెన్ పండుదిన్నఁ గడుపౌననుచున్. 35

వ. అప్పు డాత్మదేవుఁడును, 36

తే. గీ. ఔనె! యడవులపాలయి । సూనుగాంచు
ఫలముదెచ్చిన కన్నీరు । నొలికె దశుభ
మన; దెలిసి యేడ్వనకెగాని । హర్షమునకు
బాష్పములురావొయని కైత।వంబునడపె. 37

వ. కాని యేకాంతంబున, 38

చ. అనయము మాయదారిజవ।రాలది యేడ్చుచు, గుట్టుగన్ సఖీ
జనముల కిక్కతన్ దెలిపి, । చావు నిజం, బెటుపోతు గర్భమే
యనువున నా ప్రసూతిసమ।యవ్యథనోర్తును? లేనిపోని సం
తనుగొనివచ్చె నామగఁడు। తప్పదు గర్భము పండు మ్రింగినన్. 39

శా. చూలైనన్ గడుపుబ్బుతిండియుడుగున్।శుష్కింతుఁ బ్రాణంబులున్
దూలున్, నాగృహతంత్ర మాఁగు; బరువున్।దోరంబుగానైన, యీ
వేళన్ దొంగలముట్టడుల్ బలిసెనా । వేవేగఁ బర్వెత్తగాఁ
జాలన్, జాలు నివేల బిడ్డలకునై । సత్యాది నిర్బంధముల్. 40

ఆ. వె. చిలుకపంజరాన । నిలిచినట్లేర్పడు
గర్భమాప్రసూతిఁ । గడపుబెట్టు
లట్టిదైన మరణ । మాసన్నమగు; నాడు
పడుచు నాదుసిరుల । నొడిచికొనును. 41

చ. విధిమగవాఁడు; వానికి వి।వేకములే; దబలాజనంబు ని
వ్విధిఁ బ్రసవార్తికిన్ గొలిపి । వేచెడుగాని, యొకప్పుడేని యీ
వ్యథ మగఁడైనవాఁడెఱుగు।నట్టులవ్రాసెనె? వ్రాసెనేని య
య్యథములు బిడ్డలంగనగ । నారడిబుత్తురె యాఁడువారలన్. 42

కం. మగువలు నానాశ్రమలన్
దగిలి కుమారులను గన్నఁ దమకొడుకులటం
చెగిరిపడెద రిదియేమే?
మగపశువుల కింతయేని మానముగల దే. 43

కం. మగనాలై పుట్టితి ని
వ్వగఁబొందితి; ధవునిఁబాయు వనితయు గొడ్రా
లగునది ధన్యలు మును వా
రగణితపుణ్యంబులేమి యార్జించిరొకో! 44

కం. అనవిని ముక్కున వ్రేలిడి
కొని యియ్యది యేమివింతగోల? లతాంగుల్
తనయులఁ గనరే భువిలో
వినమే నీవొక్కతల్లిబిడ్డవుగావే? 45

చం. అనియటఁ బెద్దలాడి;రయొ! యారడిబెట్టకుఁ డమ్మ ముద్దరా
లనిరొకకొంద; రద్భుత మహహ! సుకుమార మదింత [illegible] తెం
డని పరిహాసపుం జెణుకులాడిరి ప్రౌఢ; లొక్కళ్లొక్కళ్ల నుక్
గనుగొని యాగఁజాలక పక్కాలున నవ్విరి ముగ్ధలెల్లరున్. 46

కం. పకపకలన్ వికవికలన్
గకవికలై మనసుచాల కంగారైనన్
వెకలితనము బయలైయది
సకియల నెడబాసి యింటి చాయకుఁ జనియెన్. 47

వ. అట్లేఁగి, 48

తే. గీ. ఫలము దినకున్న మగఁడు నన్ బ్రతుకనీఁడు
తింటినా గర్భభారంబు తీవరించు
చెలులకుం దెల్ప నీపాటి చెట్టబుట్టె
తప్ప దీఁకఁజావు; పైబాధ తడవనేల! 49

వ. అని యా పండును మ్రింగను బారసైవనుంగాక పరితపించుచుండె
నంత, 50

చ. చెలియలు చూడ వచ్చిన విశేషమిదంతయుఁ దెల్ప నామె లో
నలరివచించె; గర్భవతివై తిని నేఁగని బిడ్డనిత్తు నీ
కలిమి యొకింత నాపతికిఁ గానుక వెట్టు మతండు నొప్పెడిన్
దెలియఁగనీకు మేరికిది నిక్కపు గర్భిణినా నటింపవే. 51

ఉ. పూవులుదాకినన్ సురిగిపోయెడి నీమెయిదీవ గర్భ బా
ధావధి నోర్వఁజాల దబలా! మఱి ప్రాణములున్నఁ జాలు లె
మ్మావుస కీడ్గలం బిడుదమద్దియుఁజూడగవచ్చు నన్న; నా
త్రోవఁ జరించె దుంధులి వధూజనవృత్తమదెంత కేఁదగున్. 52

వ. ఇదియిట్లుండ, నాత్మదేవుం డనుంగుఁ బత్నియెడ దౌహృదలక్ష
ణంబు లెడ నెడ శంకించుచుండి, 53

సీ. ఫలమారగించితే ఫలితమేమని యాతఁ
డన నామె మౌన ముద్రను వహించు
యతివాక్య మహిమ మద్భుతతమంబని యాతఁ
డన నామె చిఱునవ్వు నినుచుఁ బెదవి
ఏమేని మనసయ్యెనే తెల్పుమని యాతఁ
డన నామె తలవాంచి యట్టె జూచు
పెదవి మన్నంటి కొన్నది చూడుమని యాతఁ
డన నామె చూపు జంకెనలఁగసరు,

తే. గీ. ఎట్టి ప్రౌఢకుఁ బ్రథమ దాహ్లాదవిముగ్ధ
మధుర లజ్జానుభావముల్ మానవేమొ
యనుచు ముఱియును వెఱ్ఱిబ్రాహ్మణుఁడతండు
వాని గికురించి పొంగు నవ్వన్నెలాడి. 54

తే. గీ. మఱచి వడివడి నడచి యమ్మాయలాడి
మగఁడు చూచెనో యను శంకమగుడ నుస్సు
రస్సురని మెల్ల మెల్లనడుగు వెట్టుఁ
గపట వృత్తియు నైజముఁ గాళ్ళఁబెనఁగ. 55

చ. కడుపునఁ బ్రాఁతచీర లొడికంబునఁ జుట్టి నెలల్ సనన్ జనన్
బడలిక సోకినట్లు పయిపాటున పాన్పునసోలివ్రాలు; లో
నడలు జనించినట్లులుకు నారటముంబడు నెప్పుడే మగం
డడరిన వేడ్కఁ దారసిలహావ్రితభంగము తాఁకఁబోకనున్. 56

వ. ఇక్కరణి నా టక్కులాడి, టక్కరితనంబు మెరయ, మాయా గర్భిణీ వేషాభినయంబున నతివినయంబు చూపుచుఁ గడుమెలఁకువ గలిఁగి మెలఁగుచున్నంత. 57

తే. గీ. ఆఱునెలలకుఁ దన గర్భ మంతరించె
ననుచు నొకమాట పుట్టించి, యవల నేర్పు
మిగులఁ దాఁగన్న కొమరుని మగనివలన
ననిపె మంధులిచెలియ లియ్యప్పకడకు. 58

క. అందికొని యక్కుమారుని
మందగమన పురిటియింట మసలుచుఁ దా నా
నందనుని గంటి ననుచు న
మందానందమునఁ దెలిపె మగనికి వార్తన్. 59

క. యతిమహిమ కతనఁ బడసితి
నతులిత మహిమానుభావు నాత్మజు నని సం
తత గీతవాద్య వితతుల
నతఁడెన్నో జరిపె మంగళాచారములన్. 60

తే. గీ. చెల్లెలు నవప్రసూత, యాశిశువు దొఱఁగి
యేడ్చుచున్నది, యది వచ్చెనేని బాలుఁ
బాలొసఁగి పెంపఁగలదు, నావలనఁ గాదు
దాని రప్పింపుఁడన పతి దానిఁ బిలిచె; 61

వ. మఱియు నాదంపతు లా నందనునకు దుంధుకారి యని పేరిడు
కొని వినోదించుచుండి రంత; 62

క. యతిఫలము దిన్న గోవున
కతిసుందరు డమరరూపుఁ § డంచితకనక
ద్యుతి కలిత దిగ్విభాగుం
డతులిత మహిమానుభావుఁ § డాత్మజుఁ డొదవెన్. 63

క. అదివిని విప్రుం డద్భుత
ముదమున జననోత్సవాది § పుణ్యవిధుల నొ
ప్పిదముగ జరిపెన్ మఱియొకఁ
డొదవెన్ సుతుఁడెట్టి భాగ్య§మో యిది యనుచున్, 64

తే. గీ. యతి ఫలం బిచ్చు కాలమ§హాత్త్వమేమొ?
శిశువు గలిగిన వేళా వి§శేష మేమొ?
భగవ దవ్యాజ కరుణా ప్ర§భావమేమొ?
గోవు మావలె ముద్దుల § కొడుకుఁ గనియె. 65

వ. అని;

క. గోకర్ణుఁడగుట బాలకు
గోకర్ణుం డనుచుఁ బేరు§కొనె ద్విజుఁ డానం
దైకనిదానంబై య
య్యాకారము చూచువారి § కబ్బురమయ్యెన్. 66

క. గోవునకు మనుజబాలకుఁ
డీవరుసం గలుగుటెన్నఁ డేఁ గనినామే,
యీ విప్రభాగ్యలక్షణ
మే వారికిఁ గలుగు ననుచు నెంచిరి లోకుల్. 67

వ. అవల నబ్బాలకులు దినదిన ప్రవర్ధమానులై యౌవనం బెనసి
రందు. 68

శా. గోకర్ణుం డిలుబాసి, యోగపదవీ కూలంకష బ్రహ్మని
ష్ఠాకల్పంబులఁ, దీర్థయాత్రలను సంచారంబు సాగించె, నా
రా! కాసంతసుఖంబు దుఃఖమును నైరంతరం బాప్తభావంబు రా
నీ కేకాగ్రమనస్కుఁడై మునిజనానీకంబు జేవెట్టగన్. 69

వ. ఇఁక దుంధుకారి యనువాఁడు. 70

తే. గీ. స్నానశౌచాదికర్మ సంతానముడిగి
క్రోధియై దుష్పరిగ్రహాకులత సీచ
వృత్తి శవహస్త భోక్తయై భీతిదొలఁగి
మించువైరానఁ గొంప లంటించి బ్రతికె. 71

తే. గీ. ఆటపాటలఁగదియు నయ్యర్భకులను
నూతఁ బడద్రోయు నంధుల కూతఁ జెఱచు
సాధుజనముల నంధులన్ జావమోదు
నదరి కడజాతి పొందున కంగలించు. 72

ఉ. అందఱుఁ గత్తిగట్టు నొక యాకయు నడ్డు నెఱుంగ, కింటఁ ద
ల్లిం దన తండ్రినిన్ జదిపి లేశమునున్ సిరిదక్కనీక దె
ల్లం దరలించి జారిణుల లాలనకున్ జమసేసె; నంత యా
నందనుఁడేటికిన్ గలిగి నాడని యేడ్వఁదొడంగె విప్రుఁడున్. 73

తే. గీ. అవల నుత్తమ గతు లుండ వనుచు వెఱ్ఱి
తనమునన్ భ్రష్టుఁడైన యీతనయుఁ గంటి
నివల గతి దప్పిపోయె నికఁ జెఱిగి గొడ్డు
బోతునై యుండ కేనేల మోసపోతి. 74

వ. అని విచారించుచున్నంత. 75

శా. గోకర్ణుం డపు డేఁగుదెంచి జనకుం గోరాడి, నిస్సారమా
రా! కాంక్షించెద వీ భవంబు మఱి భార్యాపుత్రమిత్రార్థముల్
చీకాకుం బొనరించు, స్నేహము మనశ్చింతాగ్ని నిన్ బెంచుఁబో
యేకాంతవ్రతుఁడౌ విరక్తునిదిగాదే సౌఖ్యమెప్పట్టునన్. 76

క. ఇందునకు లేదు, లేదు న
రేందునకున్ సుఖమదెల్ల యేకాంతమ ని
స్తంద్రిత వర్తిలు యోగిజ
నేందుని సొత్తనుచుఁ దెలియుమీ! నా తండ్రీ! 77

మ. అనిబోధించిన నాత్మదేవుఁ డను, బిడ్డా! ఘోరసంసార మన్
వనిలోఁజిక్కితి, స్నేహపాశముల నిర్బంధంబుఁ ద్రెంపంగలే
కనిశంబున్ జరియింతుఁ గర్మగతులన్ హా మూర్ఖుఁడన్ గ్రుడ్డివో
యిన జన్మంబిది యుద్ధరింపు మొరు లేరీ దిక్కు నీకంచెనున్. 78

వ. అని వాపోయినఁ గని గోకర్ణుఁడిట్లనియె. 79

చ. ఎముకలు మాంసమున్ రుధిరమే త్తరఁగూడిన దేహమందుఁ బ్రే
మము విడు; మాలుబిడ్డల మమత్వము గోయు; క్షణంబుపాటి లో
కము నిజమంచు నెంచకు మఖండవిరాగరసానుభూతివై
భ్రమమును వీడిభక్తిపరిపాకమునన్ భజియింపు మచ్యుతున్.

ఉ. లౌకికధర్మముల్ విడు, కలంగకు కామము జాడఁ జిక్కి, రా
నీకు మనంబుచెంతకు ననిత్యములౌ గుణదోషచింతనల్;
చేకొని సాధుపుంగవుల సేవలొనర్పు, ముకుంద సత్కథా
శ్రోకసుధారసాంబునిధిఁ దూఁగుము, గోరి తరింపు సంసృతిన్. 82

వ. అని తెలియ నాడిన నాత్మదేవుఁడు.

చ. అరువదియేండ్లునిండి, యపుడర్భకు చేసిన బోధపండి, దు
స్తరభవవారిధిం గడువఁదత్తరమెత్తి రమేశుభక్తిని
ర్భరమతివై భజించి, మఱిభాగవతంబు పఠించి మాధవుఁ
దరిసి విముక్తుడయ్యెఁ గడుఁదత్పరతన్ దశమంబు పాడుటన్. 83

వ. అని సనకాదులు దెలిపిరని సూతుండు శౌనకాది మహర్షులకుం దెల్పిన, వారవ్వలికథా వృత్తాంతం బానతీగదే యని యడుగుటయు. 84

ప్రమాణి. మనీషి లోక విస్ఫుర
న్మనస్సరోజ మందిరా!
మునీంద్ర బృంద వందితా!
వినీల దివ్య విగ్రహా! 85

మ. నవనీరేజదళాయతాక్ష! విలసన్నాళీకజాద్యర్చనో
త్సవ! వారాశిమహాగభీర! హిమవత్క్ష్మాభృన్నిభస్థైర్య! శ్రీ
ధవ! విష్ణూపమవీర్య! సూర్యసుతమిత్రత్రా! మిత్రవంశోదయా!
పవమాన ప్రియసూను పాణికమలప్రత్యర్పితాంఘ్రిద్వయా! 86

వసంతతిలక. వీరాధివీర! వనవీథి కృతాసిధారా
ధారా నిరస్త ఘనదైత్యదవాగ్నికీలా!
శ్రీరామ! భక్తజనచిత్త సరోజ లీలా
గారా! వసంత తిలకప్రియ! నిర్వికారా! 87

గద్య. ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్షవీక్షా సమాసాదిత
కవితాకలాంచిత శ్రీ వెంకట సుబ్రహ్మణ్యదీక్షిత ప్రణీతంబైన
భాగవత మాహాత్మ్య మను ప్రబంధమునఁ
—: జతుర్థాశ్వాసము :—

శ్రీ

భాగవతమాహాత్మ్యము

పంచమాశ్వాసము

శ్రీ హనుమదుపాశ్రితపద!
సోఽహంభావైక గమ్య! సునిశిత బాణ
వ్యూహ విదళితాసుర! సం
దేహ నివారక! శ్రుతిస్మృతి ప్రతిపాద్యా! 1

వ. అవధరింపు మంత సూతుండు శౌనకాది మహర్షుల కిట్లనియె;
నట్లు దుంధుకారి యనువాఁడు. 2

తే. గీ. తండ్రి పరమపదంబందఁ దల్లి నేక
తంబ దండించి యింటిలో ధనము కొల్ల
గొట్ట నడిరేయి నదియు గగ్గోలుసేసి
నూతఁబడి ప్రాణముల్ వాసె నూతలేక. 3

వ. అంత. 4

తే. గీ. వెలవెలఁదు లైదుగురు, వింత కలికితనము
నిచ్చకము మచ్చువెట్టి యప్పచ్చెకాని
వలపుటుచ్చులఁ దవిలించి వెలగలట్టి
చీరలున్ సొమ్ములిమ్మని చిచ్చువెట్ట. 5

శా. చోరగ్రామణియై నిశల్ దిరిగి, వాసోభూషణశ్రేణి దు
ర్వార ప్రక్రియ ముచ్చిలించి యిడ, యవ్వారాంగనా వార మే
దారిం దార్చిన దానదారెను మదాంధంబౌపరాహంబు న
ట్లూరన్ గ్రామ్యసుఖైక తత్పరత వాఁడుద్రిక్తుఁడై రిక్తుఁడై. 6

తే. గీ. వానికున్నంత; పైనటు వచ్చినంత;
మూటముల్లెయు హరియించి మోసకత్తె
లింక నీదొంగసొత్తుతో నిందెయున్న
మనకునుం జావు మూడు నిమ్మనుజుతోడ. 7

తే. గీ. అనుచు, నిదురించువానిఁ ద్రాటను బిగించి,
గ్రుమ్మిచావక యున్న మొగమ్మునందు
నిప్పులిడి చంపి గోతిలోఁ గప్పి యింట;
నవల విరహవ్యథా భారమభినయించి. 8

తే. గీ. అంగజాస్త్రంబులకు మమ్ము నప్పగించి
దూర మేఁగెను బ్రియుఁ డరు దేరఁ డెట్టు
మనుదు మని యేడ్చి లోకుల కనులు మొత్తి
సొత్తుతోఁ బారి రింకొక పొత్తుగోరి. 9

చ. తెలిసినవాఁడు కాంతల మదిన్ మదినమ్మఁడు; నమ్మి మూర్ఖుఁడు
జ్వలతరశోకవహ్నిఁ బడి చచ్చును; గామశిఖీంధనంబు లిం
తుల నుడు; లిక్షుఖండములతోఁ దులువల్ దులసేయుచుందు; రి
చ్చలు హృదయంబెఱుంగరు విషచ్ఛురికాగ్రసమానమంచయో!

ఉ. చచ్చిన దుంధుకారియుఁ బిశాచపురూపున గాలిబుంగయై
వచ్చెడు బాటసారుల కపారభయం బిడు రూపు లూనుచున్,
హెచ్చగు నాఁకలిన్ జలియు నెండయు వానయునోర్వలేక దా
నచ్చట నిచ్చటన్ బఱచె హా!యని దయ్యము నార్పువెట్టుచున్.

ఉ. అంతట దుంధుకారి హతుఁడౌట వినంబడఁ దానె దిక్కునై
యెంతయు శ్రద్ధ శ్రాద్ధ మిడియెన్ దగు తావుల ధేనుకర్ణుఁ డ
త్యంత విషాద మొంది; మఱి యాత్మగృహంబున కేగినంత; నా
చెంత నటించెఁ బ్రేతము విచిత్రతరోగ్రభయాకృతిన్ నిశన్.

వ. మఱియు వాఁడు. 13

క. ఒక తఱి మేఁకయు నేనుఁగు
నొక పరి మహిషంబు, నిందుఁ డొకపరి చిచ్చం
బొక తఱి నరుఁడై తోఁచెన్
గళవిక లవిగాంచి ధేనుకర్ణుం డనియెన్. 14

శా. ఓరీ! యెవ్వఁడ వీ నిశీథమున నిట్లుగ్రాకృతుల్ వూని సం
చారం బేల యొనర్తు వియ్యెడ? పిశాచప్రేత రక్షస్సులం
దేరూపం బిది తెల్పరా యనిన వాఁడేడ్చెన్; మఱిన్ బల్కఁగా
నోరున్ రాదని సంజ్ఞ సేసె నవలన్ గోకర్ణుఁ డబ్రింబునన్. 15

ఉ. దోసిట నీరుచల్లిన విధూత భయంకర రూపుఁడై వెసన్
డాసియు వాఁడు! సోదరుఁడ నన్నెఱుఁగం గదె దుంధుకారిగా;
దోసము లెన్నొ చేసి కులదూరుఁడనైతి; సమస్తలోక హిం
సాసముపాత్తదుష్కృతిని జచ్చి చరింతును బ్రేతరూపినై. 16

ఉ. క్రూరుఁడ లోకహింసకుఁడఁ ϟ గూలితి జారిణులెల్లఁ గూల్చ, నీ
దారిఁ జరింతు దైవవిధి ϟ దయ్యపు రూపున; నిన్నినాళ్లు నిఱ్
గోరితపింతు నిన్ననుటϟకుఱ్ ముదమయ్యెడు నిప్పు;డింక నే
తీరున నియ్యవస్థ గడϟతేఱునొ తెల్పఁగదయ్య తమ్ముఁడా! 17

వ. అనిన ధేనుకర్ణుం డిట్లనియె. 18

తే. గీ. గయను బిండము వైచితిఁ ϟ గాశికాప్ర
ముఖ మహాక్షేత్రతీర్థభూϟములను శ్రాద్ధ
శత మొనర్చితి; నీదుదుϟర్గతి యొకింత
కడవ దిం కేమి సేతు నీ ϟ కర్మమునకు. 19

తే. గీ. అనిన మొఱవెట్టి నీవుగా ϟ కన్యు లెవ్వ
రడ్డుపడ నేరరయ్య యీ ϟ యొడ్డు గడువఁ
బెట్టుమనె వాఁడు; గోకర్ణుఁ ϟ డట్టె చూతు
నెడ గలుగఁ బొమ్ము పిల్చిన ϟ నిటకురమ్ము. 20

వ. అని వానిందోలి. 21

క. జాలింబడి యీపాపము
దోలం దగ నైన తెఱువెϟదో! శోఁపదటం
చాలోచించియుఁ దెలియం
జాలండయ్యెను నిశావϟసానంబయ్యెన్. 22

ఉ. వేకువ ధేనుకర్ణుఁడు ప్రవీణులఁ బెద్దలఁ బిల్చి దెల్పెఁదా
నీకథ యేమిదారి యనియెన్ మఱి; మానులు బ్రహ్మవాదులౌ
గాకని ధర్మశాస్త్రముల కట్టడులం గని ముక్తిహేతువ
న్నా!కనరాదు; సూర్యవచనంబుఁ బ్రమాణముగా గడింపుమా! 23

వ. అని విన్నవించి రంత, యోగనిష్ఠాగరిష్ఠుం డగుట. 24

శా. గోకర్ణుం డినువేగ మాపి "తరణీ! కొల్తున్ జగత్సాక్షి న
స్తోకాజ్ఞానతమోవిభంజను బుధస్తుత్యున్ గృపాసింధువున్,
లోకాలోకచరిష్ణు వేదమయునిన్ రూపింపు మీ ప్రేత మె
ట్లీకర్మం బెడబాయుఁ ? బుణ్యగరిమం బేరీతి నార్జించు ? నాన్.

తే. గీ. చండకిరణుండు కరుణ రేయెండగాసి
గాసి చెందకు గోకర్ణ! కమలనాభు
నద్భుతకథానకంబు సప్తాహయుక్తి
వినుచు మీ ప్రేతజన్మమున్ వీడు వీఁడు. 26

చ. అనె రవి; సూర్యసూక్త మదియా నని రందఱు, నంత నిశ్చయం
బొనరిచి ధేనుకర్ణుఁ డదియున్ జరిపింపఁగఁ బూనె, సాధువుల్
చని, రమరుల్ వెఱంగువడ సాగిరి తన్మహిమానుభూతికిన్
నఁ జని రెల్ల దోషములు వీడగ వృద్ధులు మందు లంధులున్. 27

—♦ గోకర్ణుఁడు సప్తాహము గావించుట ♦—

మ. అట్లు ధేనుశ్రవసుండు నగ్రపదమం దాసీనుఁడై యిక్కతన్
స్ఫుటరీతిన్ వినిపింపఁ, బ్రేతమటకున్ రజోత్తెంచి చూపాన్చి, య
చ్చోట నెత్తంబడి సప్తపర్వయుతమై సొంపారు నవ్వేణువం
దెటూ వాతాకృతిపూని నిల్చి వినెఁ దా నీపుణ్యగాథాతతిన్. 28

తే. గీ. ధేనుకర్ణుండు విష్ణుభక్తిప్రశస్తు
నొక్క ద్విజముఖ్యు శ్రోతగా నునిచి మొదటి
స్కంధమును దొరఁకొని సమగ్ర కథ వచింప
ప్రథమదివసాన వేణుపర్వంబు విడియె. 29

క. సప్తదినంబులు జరుగన్
సప్తగ్రంథులును విడె సశబ్దంబుగ సం
ప్రాప్తించె దివ్యమూర్తి స
మాప్తమునన్ బ్రేతవృత్తి మాసె నతనికిన్. 30

వ. మఱియు నా దుంధుకారి. 31

మ. తులసీదామధరుండు పీతవసనాస్తోక ప్రభాభాసుఁడున్
జలదశ్యామల కోమలాకృతియు భాస్వద్రత్నకోటీర సం
కలితుండున్ మణికుండలోజ్జ్వలుఁ డురుగ్రైవేయ హారావళీ
వలయోత్కంపితటిచ్చకచ్చకితదిగ్భాగుండునయ్యెన్ దుదిన్. 32

క. ఈరీతి నాతఁ డచ్యుత
సారూప్యము బొంది వినయ చతురత మ్రొక్కెన్
గూరిమితమ్మునిఁ; భవని
స్తారకు లెవ్వరైన వంద్యతములే గాదే. 33

వ. మఱియు నప్పావనమూర్తి శుక కథాసప్తాహ మహిమం బిట్లని
వినుతింపఁ దొడంగె వినుండు. 34

తే. గీ. భాగవతవార్త ధన్యతాసంపాదకంబు
ప్రీతపీడాహరంబు పవిత్రకరము
సప్తదినయజ్ఞమదియు సాక్షాదప్రమేశ
పుణ్యలోకప్రదంబు నగణ్యఫలము. 35

క. తడిగల్గిన; దారినదియు
కడిదియుఁ దేలికదియైన కల్మష మగ్గిం
బడు కట్టెలటు దహింపం
బడెడిన్ సప్తాహఫలవిపాకము మహిమన్. 36

క. తెలిసియుఁ దెలియక జరిగిన
నలుసున్ బెద్దదియు వాఙ్మనస కర్మములన్
గలిగెడు పాపము దొలువం
గలిగెడు సప్తాహ దివ్యకల్పము వినరే! 37

ఉ. భారతభూమి వైదిక స।భాస్థలినిల్చి, యుదారభక్తి నం
భోరుహనేత్రు దివ్యకథ । పుణ్యముపంట వినంగలేని యా
క్రూరుని జన్మమేటి కొన।గూడిన పిండము మెక్కి మాంస మ
జ్జారసధాతువుల్ బలిసి । చచ్చెడువాని శరీర మేటికిన్. 38

చ. ఎముకలు కంబముల్, నరము। లిందు బిగించెడుకట్లు త్రాళ్లు, మాం
సము రుధిరమ్ము లేపనము; । చర్మముపై నిడుకప్పు; పూతిగం
ధము క్రిమిభస్మవిడ్భర మ।దార్ఢ్యము, దుష్టము, దుర్భరంబు, సాం
తము, క్షణికంబు, రోగసద।నంబు శరీరము నమ్మవచ్చునే. 39

క. మూత్రపురీషాదులకున్
బాత్ర మపాత్రం బపత్ర।పము చిత్రం బే
మాత్రము నస్థిరమగు నీ
గాత్రముఁ దిరమైనయుక్తి । గడువం దగదే. 40

తే. గీ. భాగవత గాథ వినని య।భాగ్యమతులు
సలిలబుద్బుదమట్లు, దో।షమల విధానఁ
బుట్టి పెరుగుట యది తుద।ముట్టుకొఱకు
నరకకూపంబునన్ బడి । నవయుకొఱకు. 41

క. దినదినము దినాంతంబున
స్వాన మెనయఁగ నొక్కటొకటి।వంతున వంశం
బున సప్తగ్రంథులు విడె
ననుమానమె? మనము గ్రంథి। యటువిడు నన్నన్. 42

క. ఛేదిల్లు మనసుముడి; వి
చ్ఛేదము గను సందియములు క్షీణములగు నా
మీఁద సకల కర్మంబులు;
సాదరమున విన రమేశ సప్తాహకథన్. 43

క. హరిగాథా తీర్థంబై
పరగిన చిత్తమున ఘోర భవపంకం బె
త్తెరగున నంటదు; మోక్షము
తిరపడు నద్దాన ననిరి తెలిసిన పెద్దల్. 44

— గోకర్ణ సప్తాహమున విష్ణుభక్తులు దుంధుకారిని దివ్యవిమానమునఁ గొంపోవుట. —

మ. అనుచుండన్ విమలప్రకాశవలయ వ్యాలోలమై దేవతా
జనసమ్మర్దమునై విమాన మొకఁ డా చాయన్ వినోదంబుగన్
గనిపించెన్; గని దుంధుకారియు విమా నంబెక్కె, గోకర్ణుఁ డి
ట్లనియెన్ శ్రీహరి దాసులం గని యమం దాశ్చర్య పర్యాప్తిచేన్.

శా. "శ్రోతల్ నిర్మలు లెందఱో కలుగ ని చ్చో దుంధులీసూనుఁడే
నీతుం డయ్యెడు మమ్ము మాని యెదియో నిన్ గారణం బున్న సం
ప్రీతిన్ దెల్పరె" యన్నఁ బల్కి రిటు యు క్తిన్ విష్ణుదాసాగ్రణుల్
శ్రోతృత్వం బొకఁడైన నిందు మనన ారాధిన్ గడుం భేదమా. 56

మ. ఫలభేదమ్మును దానఁగల్గు; నితఁడున్ భక్తిన్ నిరాహార దీ
క్షల నిన్నాళ్ళును విన్న శ్రీహరికథాకల్యాణ వాక్శ్రేణి, ని
శ్చలబుద్ధిన్ మననంబొనర్చెఁ గనె నీసాయుజ్యమున్ మానిహ్యా
జ్జలజావాస కృపాకటాక్ష మిటు లీచాయన్ బ్రవర్తిల్లెడిన్. 47

చ. నిలుకడలేనిజ్ఞానమును, నీమములేనివ్రతంబు, సంశయా
కులమగు మంత్రనిష్ఠ, మదిఁగూడిక లేనిజపంబు, విష్ణుభ
క్తులకెడమీనిచోటు, శుచిఁగూడనిదాన, మపాత్రయుక్తమై
పొలిచెడుశ్రాద్ధ, మశ్రుతునిఁబొందినదానము,వ్యర్థముల్ గదా.

క. గురువాక్యంబుల గురియిడి
తిరమగుమతి కథనుజేర్చి దీనతదోఁపన్,
జరిమి మనోదోషంబుల;
హరిగాథన్ విన్నఫలము నప్పుడ కలుగున్. 49

క. ఈ కథ మఱొక్కపరి విన
వైకుంఠంబొదవుఁ, జదువ వనజాక్షుఁడు గో
లోకము నీకొసఁగెడునని,
వైకుంఠనివాసు లాత్మపదవికి జనఁగాన్. 50

వ. గోకర్ణుఁడు. 51

ఉ. శ్రావణమాసమందపుడు సప్తదినంబుల శ్రీరమేశ గా
థా వితతిన్ వినం జదివెఁ దత్పరతం వినుచుండి రెల్ల రా
త్రోవను దోఁచె భక్తతతితోడను దివ్య విమానమందు ల
క్ష్మీవిభు మోహనాకృతి విచిత్రముగాఁ గనుపట్టె నంతటన్. 52

తోదక వృత్తములు (తామరసములు)

జయ జయ మంగళ ∫ చారుతరాంగా !
జయ కరుణారస ∫ సార తరంగా !
జయ మునిమానస ∫ సారస భృంగా !
జయ సకలాఘ వి∫చార విభంగా ! 53

జయ విమలాగమ ∫ సార ! మురారీ !
జయ కమలా స్తన ∫ శైలవిహారీ !
జయ సుజనాభయ ∫ సాధక ! శౌరీ !
జయ మునిశాత్రవ ∫ సంఘ విదారీ ! 54

జయ మధురాపుర ∫ సౌధ వినోదా !
జయ మురళీరవ ∫ సంగత మోదా !
జయ జయ సంహృత ∫ సంసృతి ఖేదా
జయ జయ పాలిత ∫ సన్ముని వాదా ! 55

జయ జయ ఖండిత ∫ శంకర చాపా !
జయ జయ దండిత ∫ శాత్రవ భూపా !
జయ జయ పండిత ∫ సన్నుత రూపా !
జయ జయ మండిత ∫ చారు కలాపా ! 56

మ. జయ గోవింద! ముకుంద! భక్తవరదా! సర్వజ్ఞ! సర్వేశ్వరా!
జయ కల్యాణగుణప్రియాభరణ! సంసారాబ్ధి నిస్తారణా!
జయ శిష్టావన దీక్ష! శిక్షిత విపక్షా! పక్షిరాడ్వాహనా!
జయ రాధారమణీ మన స్సరసిజాంచచ్చంచరీకా! హరీ! 57

చ. జయ జయ వేదశాస్త్ర సువిచారణ ఖేలన! భక్తపాలనా!
జయ జయ శ్రీరమారమణ! చారు కళాకలనైక కారణా!
జయ జయ గోపికా జన వశంకర! శంకర! శంకరార్చితా!
జయ జయ! కృష్ణ! కృష్ణ! జయ! జన్మశతార్జిత పుణ్యలక్షితా!

మ. అని మ్రోసెన్ జయనాదముల్ దెసల; నయ్యబ్జాయతాక్షుండు స
ల్లన బూరించె నఘౌఘ నిర్మథన లీలాగణ్యమున్, భక్తపా
లన సౌజన్యము, సంసృతి జ్వలన కీలాజాల పర్జన్యమున్,
మునిసన్మాన్య,మనన్యసామ్యమహిమంబున్, బాంచజన్యం బొగిన్.

వ. అట్లు పూరించి; కరుణారసతరంగితాంతరంగుండై చెంగుసం
దరిసి, 60

శా. గోకర్ణున్ హరి కౌఁగిలింప; నతఁడున్ గోవింద సారూప్య సు
శ్రీకుండయ్యెను; శ్రోతలున్ హరి సమాశ్లేషమ్మునన్ జొక్కి;లో
కైకారాధ్యులు పీతవాసనులు సుశ్యాముల్ రథాంగాదినా
నాకల్పోజ్జ్వల దివ్యవేషధరు లాత్మారాములై రందరున్. 61

క. గోకర్ణు కృప, ముకుంద క
థాకర్ణనమునను గులము లల్పము లనకే
చేకొని విమానముల హరి
లోకమ్మున కరిగి యూరిలోఁ గల జీవుల్. 62

మ. హరి గోకర్ణునితోడ గోపజన గమ్యంబైన గోలోకమున్
దరియన్ బోయెను, దత్కథాశ్రవణ సాంద్రప్రీతులై భక్తులం
దరు వెంటాడిరి రాముతోఁ జనున యోధ్యావాసుల;ట్లొండెడన్
దరియన్ వచ్చునె సోమ సూర్య సుర సిద్ధశ్రేణికే నీ గతుల్.

క. ఒక మారైనను గోక
ర్ణకథాక్షర మెనయ గర్భనరక మ్మెడమా
నిఁక సప్త దిన కథా య
జ్ఞ కలాపంబు మహిమంబు శక్యమె పొగడన్. 64

ఉ. ఆకులు, నీరు, గాలి దిని; యగ్గి సెగన్ దలక్రిందుగాఁ దపం
బేఁకట యోగవృత్తిఁ జరియించి కృశించి శరీర మస్థిమా
త్రాకలితంబునైనఁ; గమలాక్షు కథాధ్వరసత్రరాత్రి దీ
క్షా కమనీయ సంపదను గల్గు గతుల్ సమకూడనేర్చునే? 65

మ. ఇతిహాసం బిది చిత్రకూటమున మున్నైకాగ్రతన్ విన్న స
త్కృతి శాండిల్యమునిప్రవేకుఁడును బొందెన్ బ్రహ్మతాదాత్మ్యమున్;
బితరుల్ దృప్తి వహింతు శ్రాద్ధముల దీనిన్ బాడినన్ విన్న ను
ద్గత పాపప్రచయంబడంగు, నొదవున్ గైవల్యసామ్రాజ్యమున్.

వ. అని సూతుఁడు దెల్పిన నమ్మునివరు లా సిూఁది కథావిధానం బానతీగదే యని యడుగుటయు; 67

చ. గుహ శబరీ జటాయు కపికుంజరవార్ధి విభీషణాది స
న్నిహిత కృపాకటాక్ష ! రణనిర్జిత నిర్జరవైరిపక్ష ! భూ
దుహితృహృదంతర ప్రణయదుగ్ధపయోధి తరంగమాలికా
విహృతి చణ ! క్షణక్షణనవీభవదద్భుతకీర్తిభూషణా ! 68

క. కరుణారస వరుణాలయ !
శరణాగత శత్రుమిత్ర సంరక్షణ ! సం
సరణాబ్ధి తరణ ! సుగుణా
భరణా ! సురచారణాది వందిత చరణా ! 69

కవిరాజవిరాజితము.
అఘహర ! గాధిసుతాధ్వర విఘ్నహరా! శ్రితలోకమహాత్ఫలదా !
మఘవదరిప్రవిమర్దన దుర్దమ! మారుతిసేవిత మంజుపదా !
సుఘటిత విక్రమ! సూనృతవాక్య! విశుద్ధ యశస్థిర! సూరివరా!
రఘువర ! సత్కవిరాజ విరాజితరమ్యకథానక! రామవిభూ ! 70

గద్య. ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్షవీక్షా సమాసాదిత కవితాకళాంచిత శ్రీవెంకటసుబ్రహ్మణ్యదీక్షిత ప్రణీతంబైన భాగవత మాహాత్మ్య మను ప్రబంధమునఁ

—: పంచమాశ్వాసము :—

శ్రీ

భాగవతమాహాత్మ్యము

షష్ఠాశ్వాసము

శ్రీదశరథతనయ! వశి
ష్ఠాది బ్రహ్మర్షి నుత మహాద్భుతలీలా
మోదా! మోదావహమ
ర్యాదా! కోదండరామ! రఘుకులసోమా! 1

వ. అవధరింపుము సూతుండు శౌనకాది మహర్షుల కిట్లనియె, నంత
సనకాదులు నారదునితో నిట్లనిరి. 2

తే. గీ. అభినుతింతుము వినుము సప్తాహమఖ వి
ధానము; ధనంబు బలగంబు పూని నడుప
నొప్పుఁ దొలుదొల్త దైవజ్ఞు నొకముహూర్త
మడిగి, కొననగుఁ బెండ్లికైననంతధనము. 3

తే. గీ. వరుస నాషాఢ నభముల భాద్రమందు
నాశ్వయుజమునఁ గార్తికమందు మార్గ
శీర్షమున దుష్టయోగముల్ సేరకుండ
మొదలిడి వినంగ శుకగాథ మోక్షమిచ్చు. 4

క. ఎయ్యె మాసములన్ విధు;
లెయ్యవి తినరాని వనియెనివి విడువనగున్
నెయ్యమునఁ గార్య దక్షుల
నయ్యెవారల సహాయ మర్థింపనగున్. 5

వ. (చైత్రమునఁ జిత్రాన్నమును, వైశాఖమున గుమ్మడి, కరివే
మును, జ్యేష్ఠమునః బానమును మోదకమును, నాషాఢమున నుల
వలును, శ్రావణమున నాకుఁ గూరలును, భాద్రపదమునఁ బెరు
గును, నాశ్వయుజమున క్షీరమును, గార్తికమున ద్విదళములును,
మార్గశీర్షమునఁ గందంబును, పుష్యమునగాజరయు, నీరుల్లియును,
మాఘమున రక్తమూలములును త్యాజ్యంబులు.) మఱియు; 6

మ. సకుటుంబంబుగ రండు శ్రీహరికథా సప్తాహసందర్శనో
త్సుకులై మీరును మీరు మీరనుచుఁ దోడ్తో దూరదూరస్థులై
న కథాసక్తుల విష్ణుకీర్తనులనున్ రావించి, స్త్రీ శూద్ర బా
లక వర్గంబునకేని తేటపడు లీలన్ దెల్పనే నీకథన్. 7

ఉ. శ్రీహరిభక్తులార ! దయసేయుఁడు భక్తిసమాజ మిందు స
ప్తాహవిధిన్ రమాధిపు కథామృతపూరము పంచిపెట్టు న
వ్యాహతిఁ గ్రోలవచ్చునది బాంధవ పుత్ర కళత్ర మిత్ర స
న్నాహముతో; నలభ్యము ఘనంబగు నీక్షణ మేక్షణమ్మునన్. 8

తే. గీ. అనుచు శుభలేఖములు వ్రాసి యనుపవలయు
దేశదేశంబులకు; శ్రీరమేశ భక్త
వరులు శ్రీకృష్ణ కీర్తనాదరులు యతులు
దూర దూరంబులందుండి చేరుకొనఁగ. 9

కం. వినువారు గూరుచుండుట
కనువైన విశాలరంగ మది తీర్థంబో
వనమో, గృహమో, తగు శో
ధన మార్జన లేపనములఁ దనరినచోటన్. 10

వ. ఏర్పాటుచేసి, 11

మ. కదళీమండిత మండపంబున నలంకారంబు గావించి, శ్రీ
ప్రదమౌ కేతనమెత్తి, పుష్పఫల పర్ణశ్రేణులన్ గూర్చి య
య్యదనన్ జాందిని దీర్చి, మెట్లబడి నర్య్యైలోకముల్ సేర్చి; వై
దు దినాల్ముం దుచితాసనంబు లిడనౌ దోతెంచుభక్తాళికిన్. 12

తే. గీ. విప్రులన్ బ్రహ్మభూతులన్ బిలిచి యగ్రి
పీఠ మిడి పూజసేసి; యా వెనుక చదువు
వారు వినువారు తూరుపు పడమరలను
నొండొరుల కభిముఖముగా నుండవలయు. 13

క. వినిపించు విప్ర మహితా
సనమున నాసీనుఁజేసి సముచితకాలం
బును దేశము తరతమతయుఁ
గని, వచ్చినవారి పూజ గావింపనగున్. 14

తే. గీ. విష్ణుభక్తుండు విప్రుండు ౹ వేదశాస్త్ర
నిరతుఁడు విరాగి దృష్టాంత౹నిపుణమతియు
ధీరుఁడున్ నిస్పృహుండు నా౹చారపరుఁడు
నైన పుణ్యుండు వక్తగా ౹ నమరవలయు. 15

(వ. మఱియు వక్తయగు నాతఁడు; కథను విస్తరింపను కుదియింపను సమర్థుండును, కథాదరుండును; ప్రస్తావనాకుశలుండును, సత్యవచనుండును, సందేహవినివారకుండును, సకలశాస్త్రకుశలుండును, నవాంతరాఖ్యానోపాఖ్యాన విశేషవివేచనక్షముండును, నవ్యంగ్య వచనుండును, జనరంజకుండును, సభాజేతయు, నహంకారాది వర్జితుండును, ధార్మికుండును, సంతానవంతుండునై యుండవలయు.)

ఉ. పండితులై విభిన్నమత౹వర్తనఁ జిందులుఁద్రొక్కు మూర్ఖపా
షండ వితండ వాదులను ౹ *స్త్రైణుల నాపొలిమేర కేని రా
కుండ నొనర్పఁగా వలయు ౹ నూర్జితమౌ శుకశాస్త్ర సత్కథా
ఖండ రసాబ్ధిపొంగి తొలి౹ఘట్టము దాకఁగఁ బూనువేళలన్. 17

చ. తెలిసినవాఁడు సందియము ౹ తీరిచి లోకము బోధసేయఁగా
వలయునివాఁడు వక్తకు స౹హాయతఁ బార్శ్వమునం జరింపగా
వలయును; వక్తయున్ దొలిది౹నంబు వ్రతాప్తికి దీక్షఁబూని, ని
చ్చలు నరుణోదయంబునకు ౹ శౌచవిధుల్ బొనరింపగానగున్.

* స్త్రైణులు = స్త్రీవ్యామోహితులు. స్త్రైణాః – స్త్రీ సంబంధినః. స్త్రీషు సక్తా ఇత్యర్థః. అనివ్యాఖ్య.

ఉ. సందెజపంబు క్లుప్తముగఁ జల్పిన దోసము రాదు; విఘ్నముల్
పొందక యుండ విఘ్నపతిఁ బ్రొక్కి, పితృప్రకరంబు గొల్చి, శు
ద్ధిం దగు పాచితంబులనుఁ దీరిచి మంత్రనియుక్తి మండలం
బందున విష్ణు గొల్చి మఱియంజలిసేసి ప్రదక్షిణంబులన్. 19

విష్ణుధ్యానము

సీ. నీలమేఘశరీరుఁ నీరజదళనేత్రు
లలిత సువర్ణ చేలంబువాని
నవరత్నఘటిత సుందర కిరీటమువాని
తత భుజాకలితాంగదములవాని
జలజాత వరశంఖచక్ర కౌమోదకీ
సమలంకృత కరాంబుజముల వాని
కౌస్తుభవనమాలికారత్న ఘటిత ము
క్తాహార రుచిరవక్షంబువాని
తే. గీ. మకరకుండల మండితఁ మధురహాస
చంద్రికాసార సుమధురాస్యంబువాని
పంకజావాసు విద్యుత్ప్రభావిభాసు
నుదయ భానువిలాసు నెమ్మదిభజింతు. 20

శ్లో. “కృష్ణం భాస్వత్కిరీటాంగదవలయ కలాకల్పహారోదరాంఘ్రిమ్
శ్రోణీభూతస్వవక్షోమణిమకర మహాకుండలామండి తాస్యమ్
హస్తోద్యచ్ఛంఖ చక్రాంబుజగదమమలం పీతకౌశేయవాసమ్
విద్యుద్భాసం సముద్యద్దినకరసదృశం పద్మసంస్థం భజామి”. 21

వ. అని పుండరీకాక్షుని దివ్యమంగళాకారంబును ననుసంధించి నుతిం
చుచు. 22

క. కరుణాభరణా! భవ సా
గరమందు మునింగి మోహగతులంబడి వే
దిరుగాడు నన్నుఁ దేల్పుము
పరమేశ్వర! భక్తలోక బాంధవ! కృష్ణా! 23

క. అని పొగడి భాగవతమున్
గని ప్రీతిన్ ధూపదీప నైవేద్యాద్య
ర్చన లిడి శ్రీఫలముంగొని
వినుతింపన్ వలయు నిట్లు విష్ణుఁ జిష్ణున్. 24

కృష్ణస్తుతి.

శా. శ్రీమద్భాగవతంబు నీవ యని యర్చింతున్ రమేశా! పరం
ధామా! సంసృతివార్ధి దాటుటకునై దాసుండనై; విఘ్న మిం
దే మాత్రంబు పొసంగనీక దయ నీ వీకోర్కె చెల్లింపు శ్రీ
రామానందతపఃఫల ప్రచురసారారామ రమ్యాకృతీ! 25

వ. అనియిట్లు నుతియించి యొక్క ధావక్తయగు వారిం గని. 26

వ. సురుచిర వస్త్రభూషణ ప్రసూనప్రకరంబులఁ గానుక వెట్టి, ని
ర్భరమగు భక్తిఁ దచ్చరణ పంకజముల్ నుదురంట మ్రొక్కి, శ్రీ
హరికరుణాకటాక్షముల నబ్బిన భాగ్యము దామటంచుని
క్కరణి నుతింపఁగానగు నఖండరసస్ఫురణాభిరామతన్. 27

పౌరాణిక స్తుతి.

శా. శ్రీమద్భాగవతావతంస! విదితాశేషాగమ! జ్ఞాన ము
ద్రామూలజ్ఞ! శుకస్వరూప! పరమోదారా! రమానాథ గా
థామాధుర్య వివేక సారచతురా! తత్త్వజ్ఞచూడామణీ!
కామాద్యంతరరిప్రభేదనరతీ! కల్యాణ వాక్యోన్నతీ! 28

తే. గీ. అనినుతించుచు హరిరూపమైనవాని
నోడలెఱుంగక హరికథల్ వినెడువాని
సప్తదినములఁ దనశక్తిసరణిఁ బూజ
సలుపఁదగుఁ బంచభక్ష్యాన్నముల నొసంగి. 29

తే. గీ. అంబుజోదరు దివ్యకల్యాణగాథ
వినుచు వేళల విఘ్నమ్ము లొనరకుండ
వరణ లీ నగు ద్విజులైదుగురకు నందు
ద్వాదశాక్షర మంత్రజపంబు సలుప. 30

మ. హరిగాథారతులైన బ్రాహ్మణులఁ దానర్చించి సంకీర్తన
త్వర నేతెంచిన భక్తులంగొలిచి, విత్తక్షేత్రదారాసుతో
ద్ధుర సంపన్న గృహాభిమానమెదలోఁ దూలించి యేకాగ్రతా
స్ఫురణన్ శ్రీశుచరిత్ర విన్ననతఁ డొప్పున్ దత్ఫలాసంగియై. 31

(వ. మఱియును శ్రోతయగునాతఁడు, పౌరాణికునెడ భక్తి కల వాఁడును, నగర్వితుఁడును, నచంచలమతియు, ధీరుఁడును, బ్రశ్నజ్ఞుఁడును, బహుశ్రుతుఁడును, ననలసుఁడును, నిద్రాదూరుఁడును, బుద్ధిసంపన్నుఁడును, దాతయు, నన్యకథావిముఖుఁడును, శుచియును, దంభరహితుఁడును, గావలయునని పెద్దలు తెలుపుదురు)

వ. తదనంతరంబు. 33

చ. రవియుదయించినంతఁ బ్రహ్లాదతిథియంబుఁ దదర్థమునన్ గథా
ప్రవచనముం బొనర్పనగు ; భక్తి గభీరవచః ప్రసక్తిచే;
నవలవిరామమున్ దగు దినార్ధమునన్ ఘటికాద్వయంబు; మా
ధవునపుడెల్లభక్తులు ముదమ్మున సన్నుతి సేయగా నగుక్. 34

చ. సరసములైన భావములు ; జాల్కొన, శాంతముగన్ మనోహర
స్ఫురణముదోఁప, నచ్చెరువు ; పుట్టఁగ, నర్థము తేటతెల్లమై
పరగఁగ, నక్షరమ్ములును ; పల్కులుస్పష్టపడక్ ద్విజాదులం
దరకు శుకోక్తులన్ వినుచుధన్యుఁడు వ్యాస సమానుఁడి ధ్ధరన్.

(*వ. మఱియును సప్తాహ కథాప్రవచన క్రమమునఁ గొంతశోక విశ్లేషంబు పురాణాంతరంబులఁ జూపట్టెడు నదెట్టులనినఁ; బ్రథమ

---

* ఇందులకుఁ బక్షాంతరముఁగలదు.

ప్రథమదివసంబున, హిరణ్యాక్షవధయును, ద్వితీయంబున భరతచరిత్రయును, తృతీయమున సముద్రమథనమును, కూర్మావతారప్రాదుర్భావఘట్టంబును, జతుర్థంబున, దశమస్కంధమున కృష్ణావతారఘట్టంబును, బంచమంబున రుక్మిణీకల్యాణమును, షష్ఠంబున నుద్ధవసంవాదమును, సప్తదివసంబున నవశిష్టకథా భాగంబును బూర్తిచేయవలయును.

దివసంబున, వరాహావతారచరిత్రంబును, ద్వితీయంబున భరత
చరిత్రంబును, తృతీయమున నృసింహావతారావిర్భావ ఘట్టం
బును, చతుర్థంబున వంశవర్ణనమును, పంచమమున గురులీలా
వృత్తంబును, షష్ఠంబున లీలాసమాప్తియు, సప్తమంబున శుక
పూజా విశేషంబును వినిపింపవలయును.) 36

వ. ఇంక సప్తాహవ్రతమున భక్ష్యాభక్ష్య విచారం బెఱింగింతు మదెట్ల
నిన. 37

సీ. కర్మేంద్రియ జయంబు గలుగ లఘ్వాహార
నియమంబు పాటింప నెగడు సుఖము;
పాలు, నేయియు నవ్యఫలము హవిష్యంబు
నేకభుక్తమ్మును నిచ్చు ముదము;
బలమున్న నుపవాసములు సప్తరాత్రంబు
హరిగాథవినుట శ్రేయస్కరంబు
కాక యాకలిని జీకాకు నొందెడు కంటెఁ
దినినదైన వినుట సన్మునిమతంబు
తే. గీ. చిత్త మేకాగ్రమై కథన్ జేరకున్న
నవల యుపవాసఫల మొకింతైనలేదు;
కథ కనువుగాని దదియెల్ల గానిదయగు
నైన దానది యగు సాధ్యమయ్యె నేని. 38

(వ. కథావ్రతియగు నాతఁడు; గరిష్ఠాన్నంబును (నూనె బెల్లము
గలిపి వండినది) మనోదూషితంబును, పూర్వదిన పాచితంబును

(పర్యుషితంబును) ద్విపాచితమును, సూతకకరానీతంబునగు నన్నం బును; మత్స్యమాంసమును, మేకపాలును, భూ,జలసంబంధములగు లవణంబులును, పడియనీరును భక్షింపరాదు. హరికథా తత్పరుం డగు నాతఁడు, ములగ (వాకుడు) మెసగఁజనదు; పొట్ల వలన వృద్ధి హానియు, ముల్లంగివలన బలహానియు, మారేడువలనఁ బాపమును, వేపవలనఁ బశుయోనియు, కరివేపవలన మూర్ఖ తయు, గంజాయి, యానపల వలన గోమాంసభక్షణ దోష మును *పూతిక వలన బ్రహ్మహత్యాదోషంబును, నీటివంగవలన సంతాననాశనమును, మాంసము వలన దీర్ఘరోగమును గలుగును గావున నివి సప్తాహవ్రతస్థులు భక్షింపరాదని పురాణాంతరంబుల వినంబడు) 39

♦ద్విదళంబులగు ధాన్యంబులును, తేనె, నూనెయు సప్తాహయజ్ఞ పరుల కభక్ష్యంబులని చెప్పంబడె; వెండియు. 40

తే. గీ. వినుమునారద! సప్తాహ ౯ విధిని; దీని
విష్ణు దీక్షావిహీనులు ౯ వినఁగఁదగరు;
బ్రహ్మచర్య వ్రతాప్తియుఁ ౯ బత్రభుక్తి
నెగడుతఁ గథావసానాన ౯ నియమభుక్తి. 41

---

*పూతిక నెమిలడుగుచెట్టు. కొమ్మన గొజ్జిపిండిచెట్టు అనికొందరు.

♦ద్విదళములు, (పప్పుదినుసులు) మినుములు; పెసలు, చిఱుసెనగలు, సెన గలు, ఉలవలు, అనుములు, అలసందెలు, కందులు.

"శిలాయాం భిద్యమానస్య ద్విదళం జాయతేయది
తదేవ ద్విదళంధాన్యం వ్రతాచౌచ వివర్జయేత్".

తే. గీ. వేదముల విష్ణుభక్తుల విప్రవరుల
గురుల గోవులనున్ వ్రతాచరణరతుల
వనితలను రాజులను బెద్దవారి దూర
వలవ దీశ్వర సత్కథావ్రత పరునకు. 42

మ. పలుకన్ రాదు రజస్వలాంత్యకులజ వ్రాత్యాళితో, వేదబా
హ్యులతో, మ్లేచ్ఛులతో, ద్విజప్రతిభటవ్యూహంబుతో; దీక్షలన్
వలయున్ సత్యము శౌచమార్జవ కృపానమ్రత్వముల్ మాన మె
వ్వాలనన్ మాధవ సత్కథావ్రతవిధివ్యాసంగికిన్ నిచ్చలున్. 43

క. నిరుపేద, క్షయి, యభాగ్యుఁడు
దురితము గలవాఁ డపత్యదూరుఁడు రోగా
తురుఁడున్ మోక్షాదరుఁడున్
హరిచరితము విని తరింపనగుదురు ధరణిన్. 44

*క. కలుగనిది, కలిగిలేనిది,
కలిగియు నొక కాను పెడము కలిగిన, దొకటిన్
గలిగిచెడినయదియు, రజ
స్వలకానిది, పడఁతి వినఁగ సరి శుకగాథన్. 45

*"శ్లో॥ అపుష్పా కాకవంధ్యాచ వంధ్యా యాచమృతార్భకా
స్రవద్గర్భాచయానారీ తయా శ్రావ్యప్రయత్నతః" అనిమూలము.

క. వీరలకు యథావిధి నం
భోరుహలోచనుని చరిత్రమును వినిపింపన్
జేరుఫలం బక్షయ్యా మ
పారమ్మది కోటియజ్ఞ ఫలదము వింటే. 46

క. మఱి కృష్ణాష్టమి వ్రత విధి
యొఱవడి నుద్యాపనంపు టుత్సవముతుదన్
నెఱపందగు ఫలకాంక్షులు
తఱిఁ గృపణులు గాక మోక్షతత్పరులగుచున్. 47

చ. ఇటు సప్తాహము పూర్తియై వినెడు వారీగ్రంథమున్ వక్తనం
తటఁ దామున్ గయినేసి సవ్యతులసీదామంబులన్ సర్వ ది
క్తటముల్ మ్రోయమృదంగ తాళ జయ శంఖధ్వాన మోంకారసం
ఘటనన్ గూర్పగ భక్తి తత్పరత నాకంజాక్షుఁగీర్తించుచున్. 48

చ. అడిగిన విత్తమున్ సురుచిరాన్నము విప్రుల కర్థి కోటిక
ట్లిడి, మరునాడు గీతపఠియించుత శ్రోత్రవిరక్తుఁడేని; యా
తఁడు గృహియైన హోమము యథావిధి సేయుతఁ గర్మశాంతిచో
ప్పడరఁదిలాన్నముల్ మధుపునాజ్యము పాయసముల్ హవిస్సుగన్.

*తే.గీ. దశమమునఁగల్గు శ్లోకముల్ దానఁగూర్చి
యేని, గాకున్న గాయత్రి యేనిఁగూర్చి
హవన మొనరింపవలయు గాయత్రిరూప
మగుటచే భాగవతము తత్త్వార్థమరసి. 48

ఉ. హోమము సేయలేనియెడ †హోమపదార్థము దానమిచ్చినన్
గామిత సిద్ధియౌ; శుభము గల్గును; విష్ణుసహస్రనామముల్
నేమమునన్ బఠింపమఱి నెక్కొను దోసము లంతరించు; నిం
కేమననౌ సమగ్రఫలమేర్పడుఁ దద్వ్రతపూర్తి గల్గినన్. 49

---

*భాగవతమున దశమస్కంధమున 'బ్రహ్మస్తుతి' శ్లోకములను గూర్చికొని పూర్వార్ధ హోమమును, శ్రుతిగీతలను గూర్చుకొని యుత్తరార్ధ హోమమును జేయవలయును. ప్రత్యధ్యాయ సమాప్తియందును మంత్రాష్టకమును జపింపవలయును.

శ్లో. బ్రహ్మస్తుతిం సముచ్చార్య పూర్వార్ధహవనం చరేత్
వేదస్తుతిం పఠిత్వాథా ప్యుత్తరార్ధాహుతిం చరేత్
ప్రత్యధ్యాయం సమాప్త్వా చ మంత్రాష్టక ముదీరయేత్.

† హోమపదార్థములు, పాలు, పెరుగు, యవల సారము, నెయ్యి, అన్నము, బియ్యము, సోమము, మాంసము, నూనె, నీళ్ళు. ఇవి హవ్యములు, అని ఆశ్వలాయన భాష్యము. మాంసము కలి యందు వర్జ్యము – దానిస్థానమున ఉప్పు – పాలును గలిపికాని, గేదపాలు మినుములు గలిపికాని హోమము చేయవలయు ననిశాస్త్రము.

కం. పదియిద్దరు బ్రాహ్మణులకు
ముదమున మధుపాయసముల భోజనమిడి, స
ప్తదిన వ్రతపూర్ణతకై
మొదవును స్వర్ణంబు నొసఁగఁ బోలుఁ గృతికిఁ. 50

సీ. కలిమిగల్గిన మూఁడు పలముల మితిగల్గు
స్వర్ణంబు సింగంపుఁ బ్రతిమసేసి,
సచ్ఛందనాంబర స్వర్ణభూషాశ్రేణి
నలరించి దక్షిణ లందు నిలిపి,
లలితతరాక్షరాలంకృతంబైనట్టి
భాగవతంబు నాప్రతిమ నునిచి,
యావాహనాదుల నర్చించి నియతాత్ముఁ
డైన యాచార్యున కదిమొసంగ

తే. గీ. వలయు ధీమంతుఁడదియు; పాపములఁదొలఁచు
భాగవత సత్పురాణంబు భద్రదంబు
ధర్మకామార్థ మోక్ష సాధనము ధనము
ధనము లింకేల కర్మబంధనములేల ? 51

మ. అని యమహామునికుమారు లచ్యుతకథా వ్యాసక్తిషు సర్వ భూ
తనికాయంబునకున్ ముదంబునిడి; రంధతన్ భక్తియుపొంగుచుఁ
దనయుల్ దానును యావనంబును మహానందంబు సౌంధర్యముఁ
గని ప్రేమైకరసాకృతిన్ బొలిచె భక్త శ్రేణి జేపట్టఁగఁ. 52

మ. సురమౌనీంద్రుఁడు ధన్యుఁడై తిననుచున్ ♦ సొంపారనానంద ని
ర్భరతన్ మై పులకింప గద్గదిక దోఁపన్ బల్కెఁగేలోడ్చి "స
త్కరుణామూర్తులు మీ యనుగ్రహమునన్ ♦ గంజాక్షు చారిత్రముల్
వరుసన్ వింటి, ముకుందుఁ గంటి, మఱియీ ♦ భక్త్యున్నతిన్ గాంచితిన్

కం. శ్రవణంబె సర్వధర్మ
ప్రవరంబని యెఱిఁగికొంటి ♦ వైకుంఠుం డు
త్సవమొనరించును సులభుం
డవుచున్ శ్రవణప్రసక్తి ♦ నద్భుతరక్తిన్" 54

వ. అని యిట్లు నారదుండు వినుతించుచుండ. 55

శుకుఁడు ప్రత్యక్షమై భాగవతమును బ్రశంసించుట.

చ. ముసిముసి నవ్వువెన్నెలల ♦ బోధ సుధారస వార్ధిపొంగఁగన్
మిసమిస లేఁత జవ్వనము ♦ మించఁగ, మేని సువర్ణకాంతులున్
దెసదెసఁ గ్రమ్మ, నయ్యెడ ము ♦ నిప్రవరుండు శుకప్రభుండు కై
వసముగ నాత్మసిద్ధి; కృతి ♦ పాడుచు నాడుచు వచ్చెఁ జెచ్చెరన్.

ఉ. వచ్చిన దివ్యతేజుఁగని, ♦ భక్తవరుల్ నతిసేసి యాసనం
బిచ్చి సపర్యవెట్టిన, ము ♦ నీంద్రుఁడు నారదుఁడున్ ముదంబు పెం
పచ్చుపడంగఁ బూజలిడె; ♦ నమ్మునిచంద్రుఁడు నంతభక్తిసం
పచ్చటులంబులౌ నుడుల ♦ భాగవతంబు నుతించె నివ్విధిన్.

చ. నిగమకలాప కల్పతరు నిర్గళితంబు, శుకాస్య నిస్సృతం
బగుఫలమందు భాగవత; మందమృత ద్రవవాహినీతతుల్
జగతిఁ జరించు; నైష్క్యఫల సాధన కయ్యది కోవిలుఁడయ్యె తృ
ప్తిగ రసికావతంసులగు ధీరులు బ్రహ్మపదంబు జేరగన్. 58

చ. కలుషములేని ధర్మ మిటఁ గల్గు; నమత్సరులైన వారి కిం
దలఘు దురంత తాపపరిహారక వాస్తవ వస్తుబోధయున్
గలుగు; శుకోక్త భాగవత కల్పసమాశ్రియు లీక్షణంబులో
నిలుపుదు రీశ్వరుం గదల నీక యిఁ కెయ్యదియింత గొప్పెడిన్.

తే. గీ. పరమ హంసైక సేవ్యంబు భక్తధనము
సత్యమేక మఖండ విజ్ఞానమయము
భక్తిబోధ విరాగ సంపత్ప్రదంబు
శ్రీశుచరితంబు నైష్కర్మ్యసిద్ధిదంబు. 60

శా. కైలాసంబును సత్యలోకమును స్వర్గంబెల్ల వైకుంఠమున్
గాలింపన్ లభియింప దియ్యమృత మే కాలంబునం దెట్టి పు
ణ్యాలంకారుల సేవనోకలుగు భాగ్యం; బిద్ది సిద్ధించుచో
నాలస్యంబొక యింతయేనిఁ గొన కాపాయంబునం గ్రోలుఁడీ.

వ. అని యిట్లు పలుకుచున్నంత. 62

మ. బలిప్రహ్లాదుఁడు నుద్ధవుండు నరుఁడున్ భక్తాళియుందోడరా
జలజాక్షుండు నటించెముందట మహాశ్చర్యమ్ముగాఁ బూజలన్
సలిపెన్ దేవమునీంద్రుఁ డంతసభలో, సాధూత్తముల్ హర్షసం
కలనన్ గీర్తనసేసి రచ్యుతకథా కల్యాణగీతంబులన్. 63

క. భవుఁడు భవానియుఁ గమలో
ద్భవుఁడుం బ్రత్యక్షమైరి తత్సభను మనో
భవ జనక దివ్యగాథో
త్సవ సన్నాహంబుగన నుదారప్రీతిన్. 64

లయవిభాతి.

వరుస సనకాదిమునివరులు జయనాదములు
జరుపసురవైరి సుతుఁడరసి లయ నింపన్,
స్వరనిపుణతల్ మెఱయ పరవశత దేవముని
సరసముగ వీణ హరిచరిత పలికింపన్,
తరళయుతి నుద్ధవుఁడు పరపఁగను గాంస్యరుతి
నరుఁడు కృతిరాగయుత సరణి వినిపింపన్,
సురపతి మృదంగగతి నెరప శుకమానిహరి
పరత మృదుభావరస భరము వెలయింపన్. 65

లయగ్రాహి.

అందముగ భక్తియును నందనులునుం దరిసి
సుందరమునౌనటనఁ గ్రిందు కొనియాడన్,
విందయిన గానముల డెందము లమందగతి
నందసుతు నందె నిలుపొంది తనివొందన్,
సందియము వీడి మునిబృందములు ! మీామనసు
నం దవులు కోర్కె లడుగందగు నటంచున్
సందడి యొనర్పగ ముకుందుఁగని యిట్లనిరి
వందనము లిడి జనము లందరనువొందన్. 66

శా. శ్రీసప్తాహమహోత్సవమ్ముల నినున్ జింతించుచున్ బాడుచున్
నీసేవారతిఁ బొల్చు భక్తతతికిన్ నిక్కంపుఁ బ్రాపై శుభ
శ్రీసంధింపు మిఁకేమిగావలయు తండ్రీ! మాధవా! యన్న నౌ
వాసర్వంబటులౌ నటంచుఁ జనెనయ్యబ్జాక్షుఁడప్పట్టునన్. 67

చ. శుకముఖయోగిపుంగవులఁ జూచినమస్కృతిసేసె నారదుం;
డకలుషవర్తనన్ హరికథామృత మానిరి భక్తులెల్ల, రా
శుకముని భక్తినిన్ సుతులసొంపుగ నిల్పె స్వకీయశాస్త్రమం
దిఁక హరిరూపమై పరగు నీ కథ సాధుజనైకసేవ్యమై. 68

మ. జ్వరమై పేదరికంపు దుఃఖము దహింపన్; మాయ పైశాచిక
స్ఫురణన్ గన్నులుగప్పి మొత్త; భవమంభోరాశియై మ్రింగ; ని
బ్బరమున్ దక్కి తపించు లోకులను గాపాడన్ శుకప్రోక్తమా
హరిగాథాకృతి గర్జసేయు శరణంబై మూడులోకంబులన్. 69

వ. అని పలికిన శౌనకుండు వెండియు సూతున కిట్లనియె. 70

కం. శుకుఁడెప్పుడు పలికె; మఱి ధే
నుకుమారుండెప్పుడు సదివెనో; సనకాదుల్
ప్రకటించి రెప్పుడు ముని కిది;
సకలము వివరింపు నాదు సందియమువిడన్. 71

వ. అనిన సూతుం డిట్లనియె. 72

కం. హరి సనినఁ గలినిముప్పది
వఱకేండ్లరుగంగ భాద్రపద శుద్ధమునన్
వర నవమి మొదలుగా భూ
వరునకు శుకమౌనివినిచె భాగవతంబున్. 73

ఆ. వె. మును బరీక్షితుండు వినినపిమ్మట రెండు
వందలేండ్లు నిండ భాగవతము
వించె ధేనుసుతుఁడు విధియుక్తి నాషాఢ
శుద్ధ నవమి నాత్మశుద్ధి కలిమి. 74

కం. సనకాదులంత కలియుగ
మున ముప్పదియేండ్లు గడువ మును గార్తిక మం
దున శుద్ధనవమి మొదలుగ
వినిచిరి సురమౌని కిది వివేకధురీణా ! 75

కం. అనఘా ! శౌనక ! యడిగితి
వని వినిపించితిమిదెల్ల హరిగాథ రసా
యనమై, భవరోగవినా
శనమై కలి నలరు సాధుసంసేవనమై. 76

శా. కైవల్యంబిడుఁ; గశ్మలంబుదొలఁచున్ గంజాక్షుమెప్పించు; భ
క్త్యావిర్భూతినిగూర్చు; శ్రీహరిలసత్ గాథాసుధర్జ ధీరులై
త్రావుం డాత్మహితార్థశోధకత, లుబ్ధప్రార్థనాసక్తినే
లా వేగింతు రమూల్యకాలము ననిత్యానందలౌభ్యంబునన్. 77

మ. దరియంబోకుము మాధవస్తుతికథా తాత్పర్యసమ్యగ్గుణా
నరులన్ గింకర! నీవునేను నొరులన్ శాసింతుమేగాక; శ్రీ
హరిదాసావళిపైన రాజసములాహా! చెల్లఁబోవంచుఁ గిం
కరు వెంటన్ జెవినూదియూది మరలున్ గాలుండుసంత్రస్తుఁడై.

మ. వ్రతముల్ యోగసమాధులున్ శ్రుతిచయవ్యాఖ్యానసిద్ధాంతధీ
చతురత్వంబు ఫలింపఁబోలవిటుపై; సప్తాహయూపాద్భుత
క్రతుసంబంధి కథారసావభృథ ధారాసిక్తమైగాక యీ
క్షితి నీ దుష్కలికాల కల్మష మహాగ్నిజ్వాల చల్లారునే? 79

తే. గీ. సారమింతయులేని సంసారమునను
విషయ విషసంగతిన్ బుద్ధి వికలమైన
దేనిఁ ద్రావుఁడు శుకవచోమృతము; సుఖ మొ
సంగునర్థక్షణమ్మునన్ సరసులార! 80

తే. గీ. అకటకట! పట్టి యీన నాయాసపడక
కుత్సితిం బూనకెందు సంకోచమెడలి
భాగవతసూక్తిఁ గైవల్య భవ్యపద ప
రీక్షుగనుఁడయ్యె సాక్షి పరీక్షితుఁడుగ. 81

ఉ. శ్రీశుకమూర్తి చిద్రస పరిద్వార వీథులఁ దేలి తేలి, యా
శ్రీశుకథాసుధారసము చిందెను ముద్దులుగుల్కు పల్కులన్
లేశము సంశయింపక విలీనులరై యదిగ్రోలి సర్వలో
కేశునితోడ నైక్యము వహింపుఁడు సాధుజనావతంసముల్!

చ. వరనిగమాగమాబ్ధి దఱువన్ దఱువన్ గడుగోప్యమా రమా
వరచరితామృతం బఖిల భక్తసుధీజన జీవనంబుగా
ధరఁ బదిరెండు భాగముల దక్కెను శ్రీశుక వాక్యపద్ధతిన్;
బరసుఖవాంఛగల్గు జనవర్గము దానిని గ్రోలుఁడాదృతిన్. 83

శా. ఈగాథన్ హరిదాస సన్నిధిని దా నేకాగ్రనిష్ఠావిధిన్
యోగస్ఫూర్తిఁ బఠింపవిన్న శుభముల్ యోగించు, నాపై రస
శ్రీగంభీర తరంగ డోలికలపై శ్రేయఃపదావాప్తిమై
నూగన్ నేర్తురు రాజహంసలయి యత్యుత్సాహులై సాధువుల్.

క. ధైర్య హిమాలయ! వరగాం
భీర్య రసాలయ! యవక్ర విక్రమనుత! సౌం
దర్య కళాలయ! కలితౌ
దార్య! నతాభయద లీల! దశరథ బాలా! 85

మాలికాబంధము.

చ. నరవర సారకారణ! గుణప్రణయా! పరవీరదారణా
దర! ధరణీరమా యుత! నత శ్రిత మానవ భావనావశం
కరచరణారవింద! కవికల్పక! మానసవాస! వాసనా
జ్వరహర వీరరాఘవ! శివస్తవనీయ కథాకలాకరా! 86

హంస శ్రేణి

అంసోదంచద్ధను ఽ రభిరామా!
సంసారోత్తారక ఽ జయనామా!
స్రంసన్నానామునిఽజనఖేదా!
హంసశ్రేణీ హృదఽయ వినోదా! 87

మంగళ మహా శ్రీ

శ్రీరఘుకులాంబుధిశఽశీసుమధురాకృతివఽశీకృత సమస్తమునిభావా!
చారుతరధర్మ సువిఽచారణవిశారద ! దిఽశారచితకీర్తిరుచి సారా!
మారుతిసమేత! శ్రితఽమానవశుభంకరరఽమాహృదయవారిజవిహారా!
ధీరజనవంద్యనయఽ దీక్షిత కవిస్తుత కృఽతిప్రణయ మంగళమహాశ్రీ! 88

గద్య. ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్షవీక్షా సమాసాదిత
కవితాకళాంచిత శ్రీవెంకటసుబ్రహ్మణ్యదీక్షిత ప్రణీతంబైన
భాగవత మాహాత్మ్య మను ప్రబంధమున

—: షష్ఠాశ్వాసము :—

సర్వము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ